KSR02B119
ENTERED

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
మే 01, 2016

నటనలో 'దాదా'

కేరింతల చిత్రాలు

నాన్న పాత్రే కెరీర్‌గా...

పిల్లల్లో చాలా మందికి అమ్మానాన్నలే రోల్ మోడల్స్. బాలీవుడ్‌లోను ఈ ట్రెండ్ ఎప్పటి నుంచో ఉంది. తల్లిదండ్రులను చూసి నటులుగా, దర్శకులుగా, సంగీతకారులుగా, స్టంట్‌మెన్‌లుగా మారిన వాళ్లు ఉన్నారు. కానీ వారు నటించిన పాత్రల్ని ప్రేరణగా తీసుకుని నిజజీవితంలోను ఆ రంగంలో చాంపియన్‌గా నిలబడేందుకు కసరత్తులు చేసేవాళ్లు అరుదే. అందులో ముందు వరసలో నిలబడ్డాడు మాధవన్ కొడుకు వేదాంత్. హిందీ చిత్రం 'సాలా కదూస్'లో బాక్సింగ్ ఆటగాడు, కోచ్ పాత్రల్లో కనిపిస్తాడు మాధవన్. మహిళా బాక్సింగ్ జట్టు కోచ్‌గా మాధవన్ చేసిన రోల్ ప్రేక్షకులకే కాదు తన కొడుకు వేదాంత్‌కి కూడా తెగ నచ్చేసింది. ఇక అప్పటి నుంచి వేదాంత్ బాక్సింగ్‌ని ఓ హాబీలా కాకుండా పూర్తి స్థాయి శిక్షణ పొందాలనుకున్నాడు. కుటుంబంతో కలిసి మలేషియా ట్రిప్‌ని ఎంజాయ్ చేస్తున్న మాధవన్‌కి అక్కడ వేదాంత్ బాక్సింగ్ నేర్చుకుంటానని చెప్పడంతో థాయిలాండ్‌లో పేరొందిన బాక్సింగ్ ట్రైనింగ్ సెంటర్‌ని వెదికి మరీ శిక్షణ ఇప్పిస్తున్నాడు. 'సాలా కదూస్'లో కోచ్ పాత్ర కోసం మాధవన్ తర్ఫీదు పొందిందీ థాయ్ కోచ్‌ల దగ్గరే! ఆ కోచ్ నేర్పిన టెక్నిక్స్ మాధవన్‌కి తెగనచ్చేశాయి. సినిమా కోసం తాను కొన్ని బేసిక్స్ మాత్రమే నేర్చుకున్నాడు. కానీ వేదాంత్ మాత్రం బాక్సింగ్‌లో ఛాంపియన్‌గా మారాలని కసిగా శిక్షణ పొందుతున్నాడు. వేదాంత్ శిక్షణ మరో రెండు నెల్లల్లో పూర్తి కావస్తుంది. బాక్సింగ్ గ్లౌజులతో సెట్స్‌పై వేదాంత్‌ను చూడాలనేది ఇప్పుడు మాధవన్ కల అయ్యింది.

మంచి పరిణామం

మహిళా ప్రాధాన్యత ఉన్న సినిమాలు చేయడంలో మాధురీది అగ్రస్థానం. లజ్జ, దేఢ్ ఇష్కియా, మృత్యుదండ్ ఆమెకి మంచి ఇమేజ్ తెచ్చిన సినిమాలు. 'గులాబీ గ్యాంగ్' ఉమెన్ ఓరియంటెడ్ సినిమాల్లో మాధురి కనిపించిన చివరి సినిమా. అప్పట్లో సినిమా సెట్లపై హీరోయిన్ మినహా మహిళా సిబ్బంది అంతగా కనిపించేవారు కాదట. కొన్ని సెట్లలో మాత్రం హెయిర్ డ్రెస్సర్, కాస్ట్యూమ్ డిజైనర్లు మాత్రమే మహిళలు ఉండేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితులకు పూర్తి భిన్నంగాదర్శకత్వ, కథాకథనం, సినిమాటోగ్రఫీ, నిర్మాణ, సంగీతా, క్యాస్టింగ్ ఇలా అన్ని విభాగాల్లోనూ మహిళా కళాకారుల పాత్ర మెరుగ్గా కనిపిస్తుండటంతో మాధురి గర్వంగా భావిస్తున్నారు. బాలీవుడ్‌లో తాను అడుగు పెట్టిన తొలి రోజుల్లో ఇండస్ట్రీలో అరుదుగా కనిపించేవి ఈ దృశ్యాలు. కానీ మహిళా సృజనకారుల సంఖ్య ప్రస్తుతం అన్నిరంగాల్లో పెరగడం మంచి పరిణామమని ఈ మధ్య ఓ ఇంటర్వ్యూలో తన ఆనందాన్ని పంచుకున్నారు మాధురి.

KSR02B119

నటనలో 'దాదా'


విజేత

మనోజ్ బాజ్‌పేయి నటన గురించి తెలుగు వారికి బాగా తెలియజెప్పిన సినిమా వేదం. మత ఘర్షణలు, ఉగ్రవాదం నీలి నీడన ఓ హైదరాబాదీ ముస్లిం కష్టాల్ని కళ్లకు కట్టే పాత్రలో మనోజ్ నటన ఆ సినిమాకు ఓ హైలెట్. ప్రాంతీయ చిత్రాల్లో అప్పుడప్పుడు కనిపిస్తూ ఎక్కువగా హిందీ చిత్ర సీమకే అంకితమైన ఈ విలక్షణ నటుడికి 'అలీగఢ్' బయోపిక్ సినిమాలోని ప్రొఫెసర్ సిరాస్ పాత్రలో నటనకు గాను ఇటీవలే దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. ఈ సందర్భంగా మనోజ్ నటనా ప్రస్థానం గురించి కొన్ని విషయాలు..

- మనోజ్ బాజ్‌పేయి ఏప్రిల్ 23, 1969లో బీహార్‌లోని బిలియా గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించాడు.
- ఐదుగురు సంతానంలో బాజ్‌పేయిని డాక్టరు చేయాలనుకున్నాడు తండ్రి.
- స్కూల్ చదువుతో పాటు తన అన్నదమ్ములతో కలిసి బాజ్‌పేయి కూడా వ్యవసాయ పనులు చేసేవాడు.
- సిగ్గరిగా ఉండే బాజ్‌పేయి ఎవరితో కలిసేవాడు కాదు. ఈ లక్షణాన్ని పోగొట్టేందుకు టీచర్ ఆయనతో హరివంష్ రాయ్ బచ్చన్ రాసిన పద్యాలను రోజు తరగతి గదిలో పిల్లలందరి ముందూ పెద్దగా చదివించేది.

- చిన్న వయసు నుంచే నాటకాలంటే చెవికోసుకునే వాడు బాజ్‌పేయి. నాటకాలపై అభిరుచితో డిల్లీ యూనివర్శిటీలో డిగ్రీ పూర్తవగానే నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాకు దరఖాస్తు చేసుకున్నాడు. అది తిరస్కరించబడడంతో విసుగు చెందిన బాజ్‌పేయి సంభవ్ గ్రూప్ థియేటర్ వర్క్‌షాప్‌లో చేరి ఏడాదిపాటు పనిచేశాడు.
- మళ్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో చేరేందుకు దరఖాస్తు పంపినా అది తిరస్కరించబడింది. ఈసారి కూడా థియేటర్ గ్రూప్‌లోనే చేరాలనుకున్నాడు. థియేటర్ డైరెక్టర్ బ్యారి జాన్సన్ యాక్టింగ్ స్కూల్‌లో చేరే అవకాశం రావడంతో అతనికి వర్క్‌షాప్‌లో సహాయకుడిగా చేరాడు. అందుకుగాను బాజ్‌పేయి అందుకున్న తొలి జీతం రూ.1200.
- స్టార్‌డమ్ కోసం బాజ్‌పేయి పాకులాడే వాడు కాడు. బొమన్ ఇరానీ, పరేష్ రావల్ తరహాలో మంచి నటుడుగా పేరు తెచ్చుకోవాలనుకున్నాడు.
- ప్రైమ్‌టైమ్ సీరియల్స్‌కి క్రేజ్ ఉన్న రోజుల్లో దూరదర్శన్‌లో ప్రసారమయ్యే 'స్వాభిమాన్' సీరియల్‌లో నటించి మంచి నటుడుగా గుర్తింపు తెచ్చుకున్నాడు.
- క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటప్రస్థానం మొదలు పెట్టిన బాజ్‌పేయి నటుడిగా మంచి పేరుతో పాటు ఎన్నో అవార్డులని అందుకున్నాడు.
- హిందీ చిత్రం 'సత్య'లో సహాయపాత్రకి గాను ఫిలిమ్ ఫేర్ అవార్డు తోపాటు నేషనల్ ఫిల్మ్ అవార్డును అందుకున్నాడు.
- 'ద్రోహ్‌కాల్' (1994) చిత్రంలో ఓ నిమిషం పాత్ర ద్వారా సినిమా రంగానికి పరిచయమయ్యాడు.
- శేఖర్ కపూర్ 'బాండిట్ క్వీన్' చిత్రంలో మైనర్ రోల్‌తో పాటు మరికొన్ని గుర్తింపు లేని పాత్రల్లో నటించాడు.
- 'సత్య' తర్వాత ఇద్దరు భార్యల రాజకుమారుడిగా 'జుబేదా', లోభం నిండిన రాజకీయ నేతగా 'రాజ్‌నీతి', సర్దార్ ఖాన్‌గా 'గ్యాంగ్స్ ఆఫ్ వస్సీపూర్', నక్సలైట్‌గా 'చక్రవ్యూహ్', సీబీఐ ఆఫీసర్‌గా 'స్పెషల్ 26' చిత్రాల్లో ఒక్కో దానిలో ఒక్కో విభిన్న పాత్రతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు.
- పింజార్ (2003), శూల్ (1999), రోడ్ (2002), అక్స్ (2001) చిత్రాల్లో అద్భుత నటన కనబరిచిన బాజ్‌పేయిని మరిన్ని అవార్డులు వరించాయి.
- చిన్నతనంలో తన సహవిద్యార్థి షారుక్‌తో కలిసి నటించిన 'వీర్-జారా' చిత్రం బాజ్‌పేయి నట జీవితానికి మైలురాయిగా నిలిచింది.
- బాజ్‌పేయ్ వివాహం 2005లో బాలీవుడ్ నటి సబానా రేజాతో జరిగింది. వీరి ముద్దుల కూతురు అవనైలా
- బెస్ట్ యాక్టర్ అవార్డులు అందుకున్న బాజ్‌పేయి ఎక్కువగా విలన్ పాత్రలోనే కనిపిస్తారు.
- హన్సల్ మెహతా దర్శకత్వంలో వచ్చిన అలీఘర్ సినిమాలో బెస్ట్ యాక్టర్ విభాగంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకోనున్నారు బాజ్‌పేయి.

P112-2082X

స్టార్...............3
కబడ్డీ క్వీన్
వివరం...............4
కోహినూర్ కథ
కార్టూన్ పంచ్.........5
వింతలోకం..................10
బొమ్మల భాష
కవిత్వమ్...............11
పిడికిలి గర్జన
కొత్త పుస్తకాలు...............14
పాలెగాడు

ఇండెక్స్

కేరింతల చిత్రాలు

అట్టమీది కథ.........6



ప్రత్యేకం - 12
కూల్ డ్రింక్స్‌తో చేటే

తెలుసా..................15
నవ్వుతూ బతకాలిరా!
స్ఫూర్తి...............16
ప్రజాకవి హల్దార్ నాగ్
కథ...............18
స్వయం కృషి
రుచి..................21
ముంజలతో మిల్క్ షేక్
బాల నేస్తాలు.............22
కేటర్ పిల్లర్ బొమ్మ
పద వికాసం.............24

విత్తు బ్యాంకు

ప్రపంచం మొత్తం ఆహార సంక్షోభంలో కూరుకుపోతుందన్న అంచనాలతో వివిధ దేశాలకు చెందిన వంగడాలను భద్రపరచడం చాలా బాగుంది. ప్రస్తుత పరిస్థితుల్లో రోజు రోజుకు వాతావరణం మారుతున్న తరుణంలో వీటి ఆవశ్యకత ఎంతైనా ఉందని మరోసారి తెలిపారు. ఎండకాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కుంటున్న చాలా గ్రామాలల్లో పెళ్ళిళ్ళు జరగడం లేదని కార్టూన్ రూపంలో చాలా చక్కగా వివరించారు. గాన కోకిల సుశీల గురించి చాలా విషయాలు తెలియపరిచినందుకు ధన్యవాదాలు.

- రాము,కడప

చేయూత

సమాజంలో ఎందరో తల్లిదండ్రులు తమ బిడ్డలను వదిలి పెడుతున్న సందర్భాలు కోకొల్లలు. ఆత్మహత్యలకు పాల్పడబోయిన బిడ్డలను చేరదీయడం మరీ అరుదుగా మనం చూస్తుంటాం. అలా 200 మంది పిల్లలను చేరదీయడం నిజంగా మెచ్చుకోదగ్గ విషయమే. ఇలాంటి వారికి ప్రభుత్వం కూడా కొంత చేయూతనివ్వాలని కోరుతున్నాను. కవలల పిల్లలను పోల్చుకోవడం అంటే ఎవరికైనా

కష్టంతో కూడుకున్న పనే మరి. అలాంటిది ఉక్రెయిన్‌లోని వెలికాయ కొపన్యా గ్రామంలో ఏకంగా 61 మంది కవల పిల్లలు ఉన్నారంటే నమ్మ శక్యం కావటం లేదు. ఇలాంటి విషయాలను మరిన్ని ఇస్తారని ఆశిస్తున్నాను.

- సుధాకర్, ఖాజీపేట

గురజాడ దిద్దుబాటు

విదర్భలో ఆత్మహత్యలకి పాల్పడుతున్న రైతు కుటుంబాల్లోని అమ్మాయిల్ని చేరదీసి చదువు చెప్పిస్తున్న జీనత్ సక్సేనా సేవాదృక్పథం. మహాగొప్పది. అత్యధిక సంఖ్యలో మధురంగా పాటలు పాడినందుకు పి.సుశీలగారికి గిన్నీస్‌బుక్‌లో స్థానం లభించినందుకు అభినందనలు. వ్యవసాయ విత్తనాలకు ఎన్నటికీ లోటు రాకుండా స్టోరేజి బ్యాంకును ఏర్పాటు చేయడం కొత్త సమాచారం.మంచులో అందమైన డిజైన్లు ఏర్పడడం ప్రకృతి అందానికి ఉదాహరణలు. ప్రపంచంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఎక్కువ మంది కవల పిల్లలు జన్మించడం ఆశ్చర్యపరిచింది. వందేళ్ల క్రితం తెలుగు కథా సాహిత్యం ఎలా ఆపసోపాలు పడ్డదో.. వాడుక భాష ఎలాంటి మార్పు తెచ్చిందో గురజాడగారి 'దిద్దుబాటు' ఒక ఉదాహరణ.

- టి.సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం

కామిక్ కథలు

హాస్యం, సెటైర్ రెండిటి సమ్మేళనంగా ఉండే కామిక్ కథలంటే అందరూ ఇష్టపడతారు. ఇలాంటి కామిక్ కథల్లో ఆరితేరిన వారిని పరిచయంచేసిన కామిక్ కళర్ ఆద్యంతం చదివించింది. సాధారణంగా యువకులు, పెద్దవారు మాత్రమే చేసే సాహయాత్రల్ని చిన్నతనం నుండే బోధి అలవాటు చేసుకోవడం విస్మయానికి గురిచేసింది. అనేక విధాలుగా కలుషితమౌతున్న భూమికి సంబంధించిన అనేకవిషయాలు అకట్టుకున్నాయి. సీతకోక రెక్కల ఆకారంలో స్పానిష్ డిజైనర్లు తీర్చిదిద్దిన దుస్తులు ఆకట్టుకున్నాయి. కుస్తీపట్టు, డూమ్స్‌డే విత్తుబ్యాంక్, కోటిరాగాల కోయిల కథనాలు బాగున్నాయి. కార్టూన్ పంచ్, నవ్వుల్ పువ్వుల్, అకట్టుకున్నాయి.

-అహ్మద్ బాషా, ఒంగోలు

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

మమత కూత పెడితే పాయింట్లు పడాల్సిందే. చెడుగుడు ఆటలో దూకుడుతో కబడ్డీ క్వీన్‌గా గుర్తింపు తెచ్చుకున్న మమతా పూజారి రైడర్‌గా టెక్నిక్‌లోను ఓ క్రీడా పాఠ్య పుస్తకమే. తన పేరునే కాదు ఊరి పేరును కూడా అంతర్జాతీయం చేసిన మమత ఓ పల్లె పిల్ల. వ్యవసాయం తప్ప క్రీడా ప్రపంచమంటే ఏంటో బొత్తిగా తెలీని కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కేవలం మూడేళ్ల కాలేజీ క్రీడా కెరీర్‌తో జాతీయ జట్టులో స్థానం పొందిన ప్రతిభాశాలి.



కబడ్డీ క్వీన్

మమతది ఓ వ్యవసాయ కుటుంబం. కర్నాటక ఉడుపి జిల్లా కర్కాలా తాలూకాలోని హెర్మండే గ్రామంలో పొలాల మధ్య ఓ పాత పెంకుటింట్లో పెరిగింది. కుటుంబంలోని ఎవరికీ క్రీడలతో సంబంధం లేదు. తండ్రి భోజ, తల్లి కిట్టికి చేలు పొలాలు తప్ప మిగతా ప్రపంచం తెలీదు. ముగ్గురు పిల్లల్లో ఒకరు ఇలా అంతర్జాతీయ స్టార్ క్రీడావేత్తగా ఎదుగుతారని కలలోనైనా ఊహించి ఉండరు. ఊరి వారికి కూడా అంతర్జాతీయత అనే పదానికి లెక్క తెలీదు. సొంతూర్లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తయ్యాక దగ్గరలోని అజేకర్‌లో హై స్కూల్ పూర్తి చేసింది. స్కూల్ రోజుల్లోనే మంచి క్రీడాకారిణిగా గుర్తింపు సంపాదించింది. కబడ్డీ అనే కాదు జావెలిన్ త్రో, వాలీబాల్, షాట్‌పుట్‌లో ప్రావీణ్యత సాధించింది. 2003లో కాలేజీలోకి ప్రవేశించాక ఆమె కబడ్డీ ఆటను అనుకోకుండా ఎంచుకుంది. మైదానంలో ప్రతి ఆటలోను మెరుస్తూ చురుగ్గా ఉండే మమతా అవసరం కాలేజీ కబడ్డీ జట్టుకు వచ్చింది. జట్టులో ఒక సభ్యురాలు తగ్గడంతో మమతాకు తీసుకున్నారు. అదే పెద్ద మలుపు తిప్పింది మమతా జీవితాన్ని. కబడ్డీలోను మెరుపులు మెరిపించడంతో మమతాను పూర్తి స్థాయి క్రీడాకారిణిగా కోచ్ స్థానం కల్పించాడు. అప్పట్లో కబడ్డీ అంటే ఆడపిల్లల ఆట కాదన్నట్టుగా చూసేవారు. మోకాళ్ల వరకు నిక్కర్లు వేసుకుని ఆడే ఆట అని కుటుంబం, తెలిసినవారు కాస్త నిరుత్సాహపరిచారు. అందులోను దూకుడుగా ఉండే ఆట వల్ల కూతురిని తప్పుగా అనుకుంటార నేది తల్లి బాధ. ఇలాంటి సమస్యలెన్నింటినో తన చిరునవ్వుతో అధిగమించింది మమత. అందర్నీ ఒప్పించి తన ప్రతిభతో కోచ్‌ల్ని మెప్పించి ఆమె పేరు స్థానిక కబడ్డీ సర్కిల్స్‌లో మార్మోగేలా చేసింది. మునియాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నపుడు ద్రోణాచార్య అవార్డ్ గ్రహీత అజేకర్ రమేష్ సువర్ణ దృష్టిలో ఆమె పడింది. ఆయన ప్రోత్సాహంతో వాలీబాల్ నుంచి కబడ్డీ వైపు అడుగులు ముందుకేసింది. డిగ్రీలోకి ప్రవేశించాక మంగుళూర్ విశ్వవిద్యాలయం జట్టు తరపున తొలిసారి అంతర్జాతీయ స్థాయి టోర్నీలో పాల్గొంది. తిరునల్వేలిలో జరిగిన ఆ మ్యాచ్‌లో స్వర్ణం గెలిచింది. వెంటనే హింగాత్, దాదర్‌లో జరిగిన ఆలిండియా ఓపెన్ కబడ్డీ టోర్నీలోను సత్తా చాటింది. 2006 నాటికి భారత మహిళా కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకుని కొలంబోలో నిర్వహించిన దక్షిణాసియా గేమ్స్‌లో జట్టు స్వర్ణం గెలవడంలో కీలకపాత్ర పోషించింది. కేవలం మూడే ఏళ్ల కెరీర్‌తో భారత జట్టులో స్థానం పొందడం ఆషామాషీ కాదు. అది కూడా కాలేజీ క్రీడా కెరీర్ కొలమానంగా. రైల్వేలో ఉద్యోగం పొంది రైల్వేస్ జట్టుకు ఆడి సత్తా చాటి వెంటనే దేశ జట్టులోకి అడుగుపెట్టి సంచలనం సృష్టించింది. ఆ తర్వాత బాలిలో నిర్వహించిన మొదటి ఆసియా బీచ్ స్పోర్ట్స్‌లో బీచ్ కబడ్డీ జట్టు తరపున భారత్‌కు పసిడి పతకాన్ని అందించడంలో మమతా దూకుడే కారణం. రెండవ, మూడవ ఆసియా మహిళా కబడ్డీ చాంపియన్‌షిప్ (టెహ్రాన్), (చెన్నై), గువాన్‌జౌ ఆసియా గేమ్స్‌లోను పసిడి పతకాల పంటతో అప్పటి నుంచి గోల్డెన్ గర్ల్‌గా, కబడ్డీ క్వీన్‌గా కీర్తించారు అభిమానులు. ఆమె అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఇంటికొచ్చిన ప్రతిసారి మమతకు ఊరి నుంచి ఘనస్వాగతం లభిస్తుంది. పైగా గ్రామస్తులామెను తమ బిడ్డగా ప్రేమగా ఆదరిస్తారు. రెండేళ్ల క్రితం కేంద్రం అర్జున అవార్డుతో ఆమె ప్రతిభకు సత్కారం చేసింది.



2013లో బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అభిషేక్ కోటియన్‌తో వివాహమయ్యాక కూడా కెరీర్ నుంచి వైదొలగలేదు.

పర్వతాల్లో ఎవరెస్ట్.. నదుల్లో అమెజాన్.. సంపదలో వజ్రాలు.. మరి ఆ వజ్రాల్లో కోహినూర్‌తో కొలవదగినదేది లేదు. చారిత్రాత్మకంగాను, విలువ పరంగాను, స్వచ్ఛత పరంగాను కోహినూర్ ఒకటే ఒక ఎత్తు. దాన్నే ఉపమానంగా తీసుకుని వ్యక్తుల ప్రతిభల్ని కీర్తిస్తారు. భారతదేశం నుంచి ఇంగ్లండ్‌కు చేరిన కోహినూర్ కథ ఇప్పుడెందుకంటే దేశానికి తిరిగి తేలేక బహుమానంగా ఇచ్చామంటూ ప్రభుత్వం ఇటీవలే చేతులెత్తేసింది. ఎందుకు కోహినూర్ అంత ప్రత్యేకం!

కోహినూర్ కథ

మణులు, మాణిక్యాలు, కెంపులు, వజ్రాలు, వైఢూర్యాలు ఇలా ఎన్నున్నా కోహినూర్ వజ్రం ఒక ప్రతేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొల్లూరు గని ప్రాంతంలో చేపట్టిన తవ్వకాల్లో ఎలాంటి రంగులేని 793 క్యారెట్ల (158.6గ్రా) వజ్రంగా పదమూడవ శతాబ్దంలో కోహినూర్ లభించింది. ఎలాంటి ఆకారం లేని ఈ వజ్రం తొలి కాకతీయ రాజుల సొంతమైంది. అప్పటి నుండి దక్షిణాసియా ప్రాంతంలో కొన్ని వందల ఏళ్ల పాటు కోహినూర్ ఎందరో రాజుల హస్తగతమవుతూ వారి కీర్తి ప్రతిష్టలను పెంచిందనేది భారతీయుల నమ్మకం. భారత దేశంలో బ్రిటీష్ పరిపాలన కొనసాగుతున్న కాలంలో, 1849లో బ్రిటీష్ వారికి సికు రాజులకు మధ్య జరిగిన యుద్ధంలో అప్పటి పంజాబ్‌లోని లాహోర్ ప్రాంతం బ్రిటీష్ వాళ్ల హస్తగతమయ్యింది. అప్పటి మహారాజా దులీప్ సింగ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగా ఈ వజ్రం 1850లో బ్రిటీష్ రాణి విక్టోరియా హస్తగతమైంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండీ ఎన్నో సార్లు ఈ వజ్రాన్ని తిరిగివ్వాలని కోరినా తిరస్కరించారు. దేశం 50వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 1997లో బ్రిటీష్ రాణి ఎలిజబెత్-2 భారత్ సందర్శనకు వచ్చిన సమయంలో చాలామంది భారతీయులు కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇవ్వాల్సిందిగా వత్తిడి తెచ్చారు. అయితే దీన్ని తిరిగివ్వలేమని చెప్పారు. 2000లో కోహినూర్‌ని భారత్‌కు తిరిగివ్వాలని భారత పార్లమెంట్ సభ్యులు బ్రిటీష్ అధికారులకు రాసిన లేఖకు సమాధానంగా.. దీనిపై వివిధ అభిప్రాయాలు ఉన్నందున భారత్‌కు తిరిగివ్వలేమని చెప్పడంతో ఈ విషయం మరింత వివాదాస్పదంగా మారింది. బ్రిటన్ ప్రధాని డేవిడ్ కేమరూన్ భారత్‌ని సందర్శించినపుడు కూడా కోహినూర్ ప్రస్తావన తేవడంతో కోహినూర్‌ని తిరిగి భారత్‌కిస్తే బ్రిటీష్ మ్యూజియమ్ ఖాళీగా ఉంటుందని అందుకే ఈ వజ్రాన్ని తిరిగి ఇవ్వడం సాధ్యపడదన్నారు. కోహినూర్ వజ్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా, వారసత్వపు సంపదగా భావిస్తోంది భారతదేశం.

- కాకతీయుల కాలంలో హైదరాబాద్‌లోని గోల్కొండ రాజుల కాలంలో జరిగిన తవ్వకాల్లో కోహినూర్ వజ్రాన్ని కనుగొన్నారు.
- కోహినూర్ వజ్రాన్ని మాల్వా రాజు మహలక్ డియో కలిగున్నట్లు 1304లో రికార్డుల్లో నమోదైంది.
- 1848లో బ్రిటీషువారు మహారాష్ట్ర, పంజాబ్ ప్రాంతాలపై ఆధిపత్యం పొందడంతో పంజాబ్ రాజు దులీప్ సింగ్ నుంచి కోహినూర్ వజ్రం బ్రిటీష్ గవర్నర్ జనరల్ డల్హౌసీ హస్తగతం చేసుకున్నాడు.
- నిజానికి కోహినూర్ వజ్రం బరువు 793 క్యారెట్లు. తర్వాతి కాలంలో వివిధ ఆభరణాల్లో అమర్చడం కోసం కట్ చేయడంతో ఈ వజ్రం బరువు క్రమేణా తగ్గిపోయింది.
- లాహోర్ ప్రాంతం నుండి బ్రిటీష్ గవర్నర్ జనరల్ డల్హౌసీ బాంబేకి కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చాడు.
- 1850 ఏప్రిల్ 6న కోహినూర్ వజ్రాన్ని హెచ్.ఎమ్.ఎస్. మెడియా అనే నౌక ద్వారా కెప్టెన్ రామ్‌సే పర్యవేక్షణలో ఇంగ్లాండ్‌కి తరలించారు.
- 1850 జులై 3న బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో కోహినూర్ వజ్రాన్ని విక్టోరియా రాణికి అందించారు.
- ఈ వజ్రాన్ని కొంత తగ్గించమని విక్టోరియా రాణి ఆదేశించడంతో డచ్ ప్రాంతానికి చెందిన స్వర్ణకారుడు క్యాంటార్ 108.93 క్యారెట్లకి కోహినూర్ వజ్రాన్ని కుదించాడు.

బ్రిటిష్ రాయల్ మ్యూజియం

- భారతదేశం స్వాతంత్ర్యం పొందాక కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇవ్వాలని బ్రిటీష్ రాణిని కోరగా ఆమె తిరస్కరించారు.
- కోహినూర్ వజ్రాన్ని ఒక రాణి మాత్రమే ధరించాలనేది బ్రిటీష్ రాణి విక్టోరియా కోరిక. అయితే ఆమె మరణానంతరం కోహినూర్.. రాజుల కిరీటాల్లో ఆభరణంగా మారింది.
- కోహినూర్ పదం పర్షియన్ భాష నుండి తీసుకోబడింది. పర్షియన్‌లో నూర్ అంటే కాంతి. కోహి అంటే కొండ. అంటే కొండంత కాంతి కలిగున్నదే కోహినూర్.
- ప్రపంచ వ్యాప్తంగా అర్ధ రోజుకి అయ్యే ఉత్పత్తి ఖర్చు ఒక్క కోహినూర్ వజ్రం విలువకు సమానంగా బాబర్ పేర్కొన్నాడు.
- కోహినూర్ వజ్రం పరివర్తకం, దొంగిలించడం, బహుమతి ప్రధానం వంటి రూపాల్లోనే ఒకరి నుండి మరొకరికి చేరింది. ఈ వజ్రాన్ని ఇప్పటి వరకూ ఎవరూ అమ్మటం కొనటం చేయలేదు.
- కోహినూర్ వజ్రం బ్రిటీష్‌వారి హస్తగతమైనప్పటి నుండి క్వీన్ విక్టోరియా, క్వీన్ అలెగ్జాండ్రా, క్వీన్ మేరీ, క్వీన్ ఎలిజబెత్ ఇలా వరుసగా బ్రిటీష్ రాణులు మాత్రమే ధరించారు.
- బ్రిటీష్ జాతీయ వారసత్వ సంపదగా కోహినూర్ వజ్రాన్ని లండన్ టవర్ వద్ద జ్యూయల్ హౌస్‌లో ప్రదర్శనకి ఉంచారు.

- శర్వాణి

కార్టూన్ పంచ్



నిరక్షరాస్యుడు

మేధావి: నేను నిన్ను ఓ ప్రశ్న అడుగుతా సమాధానం చెప్పలేదో రూ.50 ఇవ్వాలి. నీ ప్రశ్నకు సమాధానం చెప్పలేదంటే నేను రూ.500 ఇస్తా.

మేధావి: భూమి– చంద్రుడి మధ్య దూరం ఎంత?

(నిరక్షరాస్యుడు రూ.50 తీసి ఇచ్చేస్తాడు)

నిరక్షరాస్యుడు: మూడు కాళ్లతో పైకెళ్ళి నాలుగు కాళ్ళతో వచ్చేదేమిటి?

(మేధావి చాలా ఆలోచించి రూ.500 ఇచ్చేస్తాడు)

మేధావి: ఇంతకీ సమాధానం ఏమిటది?

(నిరక్షరాస్యుడు రూ.50 తీసి ఇస్తాడు)

నలభై ఏళ్లు

"అబ్బబ్బా..నలభై ఏళ్ల నుంచి మీతో వేగుతున్నాను. ఇంట్లో అంత పని చేసుకోలేక చస్తున్నాను". విసుక్కుంటూ భర్తతో అంది తాయారమ్మ

"నలభై ఏళ్ల నుంచీ నేను కూడా నీతో చస్తున్నానే..? అస్తమానం ఒక్కదాన్నే పనంతా చేసుకోలేక పోతున్నాను అంటావు. సర్లే వేరే పనామ్మాయిని తెస్తానంటే ఒప్పుకోవు..... నిష్టురంగా అన్నాడు భర్త.

లవ్ లెటర్



పిసినారి సుబ్బారావు నీకు ప్రేమలేఖ రాశాడట కదా..? స్నేహితురాల్ని అడిగింది జానకి

"ఆ...రాశాడు లేవే..! లెటర్ చివర్న నువ్వు నన్ను ప్రేమించకపోతే, ఈ లెటర్ మీ చెల్లికి ఇవ్వగలవు అని రాశాడే.."! అంటూ నవ్వుతూ చెప్పింది శ్యామల.

టీవీలో ఒకప్పుడు ఓ అరగంట పాటు పిల్లల్ని కట్టిపడేసిన కార్టూన్ షోలను చూసి ఈ బొమ్మల ప్రోగ్రామ్‌లో ఏముందిరా అంటూ పెద్దలు విసుక్కుని పచార్లు కొట్టేవాళ్లు. కానీ ఇప్పుడు టీవీలో కాసేపు కాదు ఏకంగా క్యూలు కట్టి థియేటర్లలో కార్టూన్ యానిమేషన్ చిత్రాలను చూసొస్తున్నారు. చిన్నారులతో, పెద్దలతో సమానంగా కేరింతలు కొట్టించే ఈ చిత్రాల కథల తీరుతెన్నులు, యానిమేషన్ మాయాజాలం, ఏ లైవ్ యాక్షన్ సినిమాలకూ తీసిపోని కంటెంట్, సజీవత పిల్లల కంటే పెద్దల అభిమానాన్నే ఎక్కువగా చూరగొంటున్నాయి. ఈ ఏడాది ఇబ్బడి ముబ్బడిగా మనదేశంలోను విడుదలవుతోన్న ఈ కేరింతల చిత్రాల గురించే ఈ వారం అట్ట మీది కథ.

కేరింతల చిత్రాలు

- అజయ్ కుమార్ వారాల
9502395077

ఓసారి బాల్యానికి ప్రయాణంతో పాటు వాస్తవ జీవితంలోని అంశాలన్నీ ఓ ఫ్యాంటసీ నేపథ్యంతో చాలా తేలిగ్గా బుర్రకెక్కేలా తెరకెక్కిస్తున్న తీరు కూడా యానిమేషన్ చిత్రాల ఆదరణ పెరగడానికి కారణం. ఒకప్పుడు స్క్రీన్లపై ఊసేలేని ఈ చిత్రాల్ని టీవీలో ఏ ఇంగ్లిష్ చానల్‌లోనో చూసి ఆనందించేవాళ్లు. మన దేశంలో థియేటర్ కెళ్లి కార్టూన్ యానిమేషన్ చిత్రాన్ని చూసే వాళ్ల సంఖ్య చాలా చాలా తక్కువగా ఉండేది. అందుకే మహా నగరాల్లో అది కూడా కేవలం ఒకటో రెండో థియేటర్లలో తప్పితే ఎక్కడా పోస్టర్ కూడా కనబడేది కాదు. కానీ ఇప్పుడు పల్లెల్లో కూడా ఈ సినిమాలకు ప్రచారం చేస్తున్నారు. ఎక్కువగా ఆంగ్లంలో విదేశీ సినీ నిర్మాణ సంస్థలు తీసే ఈ చిత్రాలు ప్రాంతీయ భాషలతో డబ్ చెప్పించుకుని మార్కెట్ స్థాయిని ఊహించనంత పెంచుకున్నాయి. ఊహకు అవధులుండవనే విషయం వీటిని చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. ఒక్కో సినిమా ఒక్కో ప్రపంచాన్ని, పాత్రల్ని అతి వైవిధ్యంగా ప్రెజెంట్ చేస్తూ రంగుల కలల లోకంలోకి లాక్కెళ్లిపోతున్నాయి. కేవలం చిన్నారులే చూస్తారనే మాట పాతబడిపోయి కొత్త సరుకుతో పెద్దల్ని వీరాభిమానుల్ని చేసుకుంటున్నాయి. పర్యావరణ సమస్యలు, ప్రకృతిపై మానవుడి పెత్తనం అనే విషయాలపై ఆత్మవిమర్శ చేసుకునే అవకాశం ఇవి కల్పిస్తున్నాయి. జంతువులే పాత్రధారులుగా నవ్వులు పండిస్తూ, ఊహకందని సాహసాలు చేస్తూ నీతి బోధల్ని, వాస్తవ ప్రపంచ

తీరుతెన్నుల్ని, తల్లిదండ్రుల పెంపకాన్ని, సామాజిక సమస్యల్ని, జీవ కారుణ్యాన్ని, కలల చేధనను, జీవిత సవాళ్లను ఇలా పిల్లల ఎదుగుదలలో కీలక పాత్ర పోషించే ప్రతి అంశాన్ని ఓ యూనివర్సల్ కోణంలో చిత్రీకరించే ఈ సినిమాలు ప్రాంతాలు, భాషలకతీతంగా ఓ విలువైన సందేశాన్ని చిన్నారి బుర్రలకు ఎక్కేలా, పసి హృదయాలను తాకేలా ఉంటాయి. కేవలం సందేశాలతో వాతావరణాన్ని వేడెక్కించకుండా ఎడతెగని వినోదంతో కూల్ కూల్‌గా సాగిపోవడానికి యానిమేషన్ గొప్ప సాయమే చేస్తుంది. సబ్ కాన్షియస్‌కు బోలెడు జీవిత పాఠాల్ని ఎక్కిస్తూనే కాన్షియస్‌లో వింత లోకాల్లో కేరింతలు కొట్టేలా చేసే ఇవి నిజంగా వర్త్ వాచ్. పక్కాగా చెప్పాలంటే గత దశాబ్దంన్నర కాలంగా కార్టూన్ యానిమేషన్ స్థాయే మారిపోయింది. కార్టూన్ లోకపు రారాజు డిస్నీకి గేమ్ చేంజర్ పిక్సార్ తోడవడంతో సాంకేతికత, నాణ్యత అమాంతం పెరిగిపోయాయి. డ్రీమ్ వర్క్స్ వంటి దిగ్గజాలతో మరో శిఖరానికి చేరిపోయింది యానిమేషన్ చిత్ర ప్రపంచం.





బెస్ట్ పాఠాలు

రంగు రంగుల బొమ్మలాటతో ఆహ్లాదకరంగా మనసును సేద తీరుస్తూనే సీరియెస్ విషయాల్ని చాక్లెట్ తిన్నంత తేలిగ్గా డైజెస్ట్ చేస్తాయి. అలాంటి వాటిలో 'వాల్-ఈ' ఒకటి. భూమిని నాశనం చేసుకున్న మనిషి ఊపిరాడే చోటు లేక ఓ భారీ అంతరిక్ష వాహనానికి ఆవాసాన్ని మార్చి పుడమి తల్లికి దూరంగా అంతరిక్షంలో జీవచ్ఛవంలా బతికే భవిష్యత్తు రానుందనే కఠిన వాస్తవాన్ని ఫ్లోలో చెప్పేస్తారిందులో. శాస్త్ర, సాంకేతికాభివృద్ధి అవధులు దాటితే మనిషి జీవితమనేది ఓ వర్చువల్ రియాల్టీనేనని వ్యంగ్యం క్లైమ్యాక్స్‌లో పండుతుంది. నేటి సమాజం నడవడిక మార్చుకోవాలని హితవు పలికేందుకే. అయితే ఇంత సీరియస్ విషయాలు చెబుతున్నారనే సంగతి సినిమాను వీక్షించేపుడు తట్టదు. అంతా అధునాతన రోబో 'ఈవ్'తో ప్రేమలో పడిన పాత తరపు రోబో 'వాల్-ఈ' ప్రేమ పోరాటంలో పడిపోతారు.

జీవ కారుణ్యం.. జీవిత పోరాటం

'ర్యాంగో' (2011) చిత్రం ఓ ఎడారి ప్రాంత జీవజాలపు నీటి కష్టాల్ని కళ్లకు కడుతుంది. కొందరి గుప్పిట్లో నీటి సిరిని ఉంచుకుని మిగతా ప్రాణుల మనుగడ పట్టనట్టు వ్యవహరించే అంశం అందరికీ చెందాల్సిన పంచభూతాలతో వ్యాపారాలు చేస్తోన్న తీరుకు అద్దం పడుతుంది. ర్యాంగో అనే తొండ ఈ కష్టాలకు ఎలా చెక్ పెడుతుందనేది కథ. 'హౌ టూ ట్రైన్ యువర్ డ్రాగన్' ఓ వైకింగ్ కుర్రాడు డ్రాగన్‌ను ఎలా మచ్చిక చేసుకున్నాడనేది కథాంశం. కాసేపు కథాంశాల్ని పక్కనబెడితే సాంకేతికతలో కొత్త పుంతలు తొక్కించిందీ సినిమా. డ్రీమ్ వర్క్స్ యానిమేషన్ అందించిన ఈ చిత్రం పిక్సార్‌కు పెద్ద సవాల్ విసిరింది. 'రియో' (2011) చిత్రం.. పంజరంలో బంధీ అయ్యే పక్షికి ఎగరడమనేది తనకు సహజమనే విషయం తెలీదని.. పక్షుల్ని, ఇతర వన్యప్రాణుల్ని ముద్దు కోసం కూడా బంధించడం తగదనే విషయం బోధపడేలా ఉంటుంది కథ. రియో డి జనీరో నగరంలో కథ నడుస్తుంది కాబట్టి టైటిల్ అలా పెట్టారు. బ్లూ అనే ఓ నీలి పక్షి అనుకోకుండా స్మగ్లర్ల వ్యాన్‌లోని పెట్టెలోంచి బయటపడి ఓ యువతి నడిపే షాప్ వద్దకు చేరుకుంటుంది. చలికి వణుకుతున్న దాన్ని చూసి ఆ యువతి చేరదీసి పెంచుకుంటుంది. బ్లూ మనిషి చేసే ప్రతి పనిని నేర్చేస్తుంది. తీరా పెద్దయ్యాక ఈ పక్షి జాతి అంతరించిపోయిందని కేవలం మరో ఆడ పక్షి మాత్రమే మిగిలి ఉందని తెలుస్తుంది. బ్లూ ద్వారా వీటి జాతిని పునరుద్ధరించాలని ఓ పక్షి శాస్త్రజ్ఞుడి ఆరాటం. కానీ ఆడ పక్షి మనసును సహజంగా ఎలా గెలుచుకోవాలనే విషయం... మనిషి పరిసరాలకు అలవాటు పడిన బ్లూకు అస్సలు తెలీదు. వీటి ప్రేమ కథే పెద్ద మలుపునిస్తుంది చిత్రానికి.

గుహను విడిచి ఊహా లోకంలోకి..

క్రూడ్స్ (2013) చిత్రం గుహ మనిషి ఎలా బుద్ధి బలంతో ఆధునిక మానవునిగా పరిణామం చెందాడనే కథని చాలా ఆసక్తికరంగా చెబుతుంది. డ్రీమ్ వర్క్స్ యానిమేషన్ అందించిన ఈ చిత్రంలో ఓ గుహ మనిషి కుటుంబం భూకంపాలు, అగ్నిపర్వత ప్రాంతం నుంచి ఓ సేఫ్ జోన్‌కు చేరుకునేందుకు 'గయ్' అనే బుద్ధిశాలి కుర్రాడు ఎలా ఉపయోగపడ్డాడనే కథాగమనం ఉంటుంది. రాత్రయితే చాలు గుహలోకి చేరిపోయి బండరాయి అడ్డుపెట్టుకుని భయంతో గడిపే కుటుంబ పెద్ద. తండ్రికి తెలీకుండా బయటి ప్రపంచాన్ని అన్వేషించే కూతురు. రాతి ఒరిపిడి ద్వారా అగ్నిని పుట్టించి బుద్ధి బలంలో కాస్త ముందడుగులో ఉండే గయ్. వీరి చుట్టుతానే కథ ప్రధానంగా తిరుగుతుంది. అంశాలకు తగ్గ సన్నివేశాల్ని సృష్టించిన రచయిత, దర్శకుడు కిర్క్ డిమిక్కో, క్రిస్ శాండర్స్‌లకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

'ట్యాంగ్లెడ్' (2010) చిత్రం చిన్నారులకు బాగా తెలిసిన జర్మన్ జానపదం రపుంజల్ కథే. వాల్ట్ డిస్నీ యానిమేటెడ్ క్లాసిక్స్‌లో 50వ చిత్రంగా వచ్చిందిది. బంగారు కాంతితో మెరిసే పొడవాటి జుట్టున్న (ఎంత పొడవనుకున్నారు మూడు, నాలుగు అంతస్తులపైకి ఎక్కేయొచ్చు) ఓ యువరాణిని ఆ జుట్టు కోసమే చిన్ననాడే ఎత్తుకొస్తుంది ఓ మంత్రగత్తె. అడవిలో అతి రహస్యంగా ఉండే ఓ ఒంటి స్తంభం మిద్దెలో దాచే మంత్రగత్తె తానే తల్లిని అని చెప్పి పెంచుతుంది. బయటి ప్రపంచమంతా దుర్మార్గమని మిద్దె విడిచి



వాల్-ఈ, ఈవ్‌ల మధ్య ఓ కీలక సన్నివేశం

వెళ్లొద్దని భయపెడుతుంది. ఒంటరితనం భరించలేక యువరాణి వయసు పెరిగే కొద్దీ బయటి ప్రపంచంలో అడుగు పెట్టాలనే తపన ఎక్కువవుతుంది. ఓ ఆగంతక యువకుడు ఓ కిరీటాన్ని ఎత్తుకొచ్చి భటుల్ని తప్పించుకునే ఉద్దేశంతో ఒంటి స్తంభం మిద్దెలోకి చొరబడతాడు. తర్వాత ఏమైందనేది సినిమా చూస్తేనే బావుంటుంది. అస్సలు పరిచయమే లేని ఓ వ్యక్తితో కలసి అస్సలు ఊహలో లేని ప్రపంచంలో విహరించే ఆ యువరాణి భావోద్వేగాలు, పరిస్థితి ఇలా ఎన్నో విషయాల్ని యానిమేషన్ చిత్రం చక్కగా పట్టి చూపింది. చిన్నారులే కాదు పెద్దలకు కావాల్సినంత వినోదం ఉంటుందీ చిత్రంలో.

ఫ్రోజెన్ (2013) చిత్రం 'ది స్నో క్వీన్' పిల్లల కథ ప్రేరణతో రూపుదిద్దుకుంది. భయమెరుగని ఓ యువరాణి ఓ ఐస్ మ్యాన్, తన పెంపుడు రెయిన్ డీర్‌తో కలసి సాగించిన సాహసయాత్రే కథ. మొత్తం రాజ్యాన్నే విరామం లేని చలికాలంలోకి నెట్టేసి గడ్డకట్టించే ఓ యువతి మంచు శక్తి మీదే కథ నడుస్తుంది. కానీ ఈ చిత్రం చిన్నారి లోకాన్ని రాక్ చేయడానికి కారణం అందులోని మ్యూజికల్సే. ప్రతి గీతాన్ని కంఠతా పట్టేసిన లక్షల మంది చిన్నారుల్ని అమెరికా, యూరోప్‌ల్లో చూడొచ్చు.

పాండా తొలి స్ట్రోక్

గతేడాది యానిమేషన్ చిత్రాల సంఖ్య నిరాశ పరిచిందనే చెప్పాలి. కానీ ఈ ఏడాది బ్లాక్‌బస్టర్లతో

మొదలైంది. సినిమా సినిమాకీ సీజీ వర్క్‌లో తేడా కొట్టొచ్చినట్టు కొండంత కనిపిస్తోంది. అలానే టెక్నిక్‌లో కూడా అనేక మార్పుచేర్పులు చేస్తున్నారు. ఒకప్పుడు డ్రాయింగ్స్‌తో గిమ్మిక్కులు చేస్తే ఇప్పుడు సీజీ వర్క్‌లోనే అనేక ట్రెండ్‌లు పుట్టుకొస్తున్నాయి. ఏ ఏడాదిలో చిన్నారుల ఛైనా వీరుడు కుంగ్ ఫూ పాండా తన మూడో సినిమాతో బ్లాక్‌ను బస్ట్ చేసేశాడు. డ్రీమ్ వర్క్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను ముందొచ్చిన మూవీల కన్నా ఓ కొత్త నేపథ్యంతో ఆకట్టుకుంది. హీరో పాండా 'పో' తన అసలు తండ్రిని కలుస్తాడు. చాలా రహస్యంగా ఉంచిన తోటి పాండాల ప్రాంతానికి చేరి ఏం చేశాడనేదే ఈ సీక్వెల్ కథ. జెన్నిఫర్ యూ నెల్సన్, అలెజాండ్రో కార్లోనీ సంయుక్తంగా దర్శకత్వ బాధ్యతలు చూసిన ఈ చిత్రానికి జోనాథన్ ఐబెల్, గ్లెన్ బెర్గర్‌లు స్క్రీన్‌ప్లే అందించారు.

నగర జీవుల ఉటోపియా

డిస్నీదే 'జూటోపియా' ట్రైలర్ విడుదలయ్యేంత వరకు ఆ సినిమా మీద అంత ఆసక్తి కనిపించలేదు. ట్రైలర్‌లోని సన్నివేశాల్ని చూశాక పెద్దలు కూడా ముందే టికెట్లు బుక్ చేసేశారు. అంతకు ముందే రికార్డులు కొట్టిన బిగ్ హీరో ఆరో సీక్వెల్ ప్రకటన, మోనా అనే మరో యానిమేషన్ చిత్రాల ప్రకటన 'జూటోపియా' మాట వినిపించనివ్వకున్నా అంతకు ముందు వినిపించని కథతో ఆకట్టుకుంది. కథలో....ప్రపంచంలోని అన్ని రకాల జంతువులు కలిసి జూటోపియాలో ఎలా కలిసి బతుకుతున్నాయో, ఉద్యోగాలు చేసుకుంటున్నాయో అనేది కాస్త అనేక జాతుల సంగమాలైన మహా నగరాల జన జీవనానికి దగ్గరగా ఉంటుంది. జిరాఫీ నుంచి ఉడత వరకు అన్నీ జూటోపియా పౌరులే. రఫ్ అండ్ టఫ్‌గా కనిపించే భారీ జంతువుల మధ్య ఓ కుందేలు పోలీస్ ఎలా విధులు సమర్థవంతంగా నిర్వర్తించిందనేది స్టోరీలో హైలెట్. వాస్తవ పాలక వ్యవస్థల నత్తనడక పని విధానాన్ని బద్ధకానికి సింబాలిక్ అయిన స్లాత్ జీవుల సన్నివేశాల్లో చిత్రీకరించారు. ఇలాంటి ఎన్నో వ్యంగ్యాస్త్రాల్ని ఈ

బోలెడన్ని సిత్రాలు

తప్పక చూడాల్సిన సినిమాలుగా లేదా పిల్లలు మెచ్చిన మేటి సినిమాలుగా మరెన్నో చిత్రాలున్నాయి. వాటిలో ది లయన్ కింగ్, టాయ్ స్టోరీ, ష్రెక్, అప్, స్పిరిటెడ్ అవే, మోనస్టర్స్ ఇంక్, ది లెగో మూవీ, మినియన్స్, ది ఇన్‌క్రెడిబుల్స్, ఇన్‌సైడ్ అవుట్, బాంబీ, డెస్పికబుల్ మీ, బిగ్ హీరో, రాటటోల్లె, అల్లాదీన్, బ్యూటీ అండ్ ది బీస్ట్, మెగామైండ్, డంబో, పినోచ్చియో, చికెన్ రన్, ది మెర్మెడ్ గర్ల్, అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, యాంట్స్, మడగాస్కర్, ఏలిస్ ఇన్ వండర్‌ల్యాండ్, కార్స్, ఆల్విన్ అండ్ చిప్‌మంక్స్, సిండ్రెల్లా, పోలార్ ఎక్స్‌ప్రెస్, ఫ్రాంకెన్‌వీనీ, ఆస్ట్రోబాయ్, బోల్ట్, పీటర్‌పాన్, డైనోసార్, డోరేమాన్, గ్నోమియో అండ్ జూలియెట్, హ్యాపీ ఫీట్, ఓపెన్ సీజన్, టర్బో, ఎపిక్ ఇలా ఎన్నెన్నో యానిమేషన్ చిత్రాలున్నాయి. వేసవిలో వీటిలో కొన్నింటికి సమయం కేటాయిస్తే చిన్నారుల సృజనాత్మకత, ఊహాశక్తికి కావాల్సినంత ప్రేరణ దొరుకుతుంది.

సినిమా కాస్మోపాలిటన్ మహా నగరాల తీరుపై సంధిస్తుంది.

వీడియో గేమ్‌ల కథాంశాల్ని సినిమాలుగా మలచడంలో 2016 పెద్ద మలుపే తీసుకుందని చెప్పొచ్చు. అంతకు ముందు 'వరల్డ్ ఆఫ్ వార్‌క్రాఫ్ట్', 'అస్సాసిన్స్ క్రీడ్' గేమ్‌ల్ని మెగా హీరోలతో లైవ్ యాక్షన్ చిత్రాలుగా తెరకెక్కించారు. కానీ యానిమేషన్ కోవలో తొలి భారీ యత్నం 'రాట్చెట్ అండ్ క్లాంక్' అనే చెప్పాలి. రెయిన్‌మేకర్ స్టుడియో వారు అందిస్తోన్న ఈ చిత్రం గేలాక్సీని కాపాడుకునే వివిధ గ్రహవాసుల కథాంశంతో నడుస్తుంది. దీని విషయం పక్కన పెడితే స్మార్ట్‌ఫోన్ ఉన్న వారందరికీ తెలిసే యాంగ్రీబర్డ్స్ గేమ్ చిత్రంగా రాబోవడం మాత్రం పెద్ద పరిణామం. చిన్నా లేదు పెద్దా లేదు కోట్లాది మంది ఆడిన 'యాంగ్రీ బర్డ్స్'ను యానిమేషన్ సినిమాగా సోనీ పిక్చర్స్ ఇమేజ్ వర్క్స్, రోవియో ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెస్తున్నాయి. చిన్నారులందరికీ ఇష్టమైన ఎర్రటి పక్షే

మన జంగల్ ప్రపంచం

"జంగిల్ జంగిల్ బాత్ చలీ హై పతా చలా హై.." అనే ఈ పాట ఇప్పటి చిన్నారుల తల్లి దండ్రుల తరానికి చెందిన చిన్నప్పటి జ్ఞాపకాల్ని గుర్తు తెస్తుంది. అందుకేగా ఇటీవలే ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన 'జంగల్ బుక్' సినిమా అంత పెద్ద హిట్టయ్యింది. భారత్‌లో ఈ సినిమా ఆడుతున్న ఏ థియేటర్ చూసినా చిన్నారుల కంటే పెద్దోళ్లే హాళ్లను నింపేస్తున్నారు. పాత మిత్రులతో ఓ సారి, తమ బిడ్డలతో మరోసారి, ఎవరికీ చెప్పకుండా ఒక్కళ్లే ఓ సారి సినిమా చూస్తూ బాల్యాన్ని చవిచూస్తున్నారు. కార్టూన్ స్కెచ్‌ల్లో చూసిన జంగల్ బుక్‌ను ఇప్పుడు యానిమేషన్ ఎఫెక్ట్‌లో మరింత 'దగ్గర'గా చూస్తున్నారు. 1894లో రుడ్యార్డ్ కిప్లింగ్ రచనల నుంచి పిల్లల ఫేవరెట్ కార్టూన్ షోగా పరిణామమంతా ఒక క్లాసిక్ అయితే.. ఇప్పుడు యానిమేషన్ సిని మాగా వచ్చి ఇప్పటి రోబో వార్ కార్టూన్‌ల మధ్య నలిగిపోతున్న పిల్లలకు ప్రకృతిని కనెక్ట్ చేసిందనే చెప్పొచ్చు. కన్నవారిని కోల్పోయిన ఓ బుడతడు అడవి బిడ్డగా, తోడేళ్లే తల్లిదండ్రులుగా కొండ చిలువలు, ఎలుగు బంట్లు వంటి జంతువులే సన్నిహితులు, స్నేహితులు, బంధువులుగా కీకారారణ్యంలో గడిపిన బాల్యం, అతడి సాహ సాల చుట్టూతా ఈ ఫేబుల్ అంతా అల్లుకుంది. కానీ జంతువుల పాత్రల చుట్టూతా వాస్తవ మానవ సమాజంలోని రాజకీయాలు, కుతం త్రాలు, సవాళ్లు కళ్లకు కడతాయి. అందుకే రుడ్యార్డ్ కిప్లింగ్ తెలివిగా జంగల్ బుక్‌ను ఓ సామాజిక, రాజకీయ అల్లెగోరెగా రాశాడని అంటారు. చిట్టి బుర్రల్లో కఠిన వాస్తవాలకు కాసింత చోటు కల్పించి వారి ఎదుగుదల ఎదు రయ్యే ప్రతి ఆటంకాన్ని ఎదుర్కునే పరిణతి సాధించేందుకు ఈ రచన చేశాడని అర్థమవు తుంది. ఇక డిస్నీ వారి యానిమేషన్ సినిమాను నటుడు, దర్శకుడు అయిన జాన్ ఫేవ్ర్యూ అటు చిన్నారులను ఇటు పెద్దోళ్లను ఆకట్టుకునేలా మోగ్లీ సాహసాల్ని తెరకెక్కించాడు. మోగ్లీ పాత్రలో జీవించిన నీల్ సేతీ అనే భారతీయ సంతతి అమెరికన్ చిన్నారి గురించి. ఒకప్పుడు కార్టూన్‌లలో చూసిన మోగ్లీకి అతి దగ్గరగా నీల్ కనిపిస్తాడు.

మెయిన్ హీరో. రెక్కలు లేని పక్షుల ద్వీపంలోకి అకస్మాత్తుగా పందులు వ్యాపారం పేరుతో చొరబడతారు. ఆటపాటల్లో పక్షుల్ని మభ్యపెట్టి వాటి విలువైన గుడ్లను నౌకల్లో తరలించేస్తారు. మన ఎర్రటి పక్షికి కోపమెక్కువ. ఆ కోపాన్నే ఆయుధంగా చేసుకుని మిగతా పక్షుల్ని కూడా యాంగ్రీ బర్డ్స్‌గా మార్చి బ్యాడ్ పిగ్గీస్‌పై దాడి ఆరంభిస్తారు అచ్చు గేమ్‌లోని ఉండేల్‌ను లాగి గాల్లోకి దూసుకుపోయిన్నట్టు. ఇదేదో చరిత్రకు దగ్గరగా ఉన్నట్టుందనిపిస్తోంది కదూ. ముఖ్యంగా యూరోపియన్ కాలనీల వ్యాపార పాలనల్ని తలపిస్తోంది.

'ఫైండింగ్ నెమో' ద్వారా సముద్ర జీవ జాలంపై మనిషి దెబ్బతో అదెలా కకావికలమవుతుందో చూపించారు. నెమో అనే ఓ నారింజ రంగు చేప తన కుటుంబాన్ని వెతుక్కుంటూ సాగే పయనంలో పర్యావరణ సమస్యల్ని అండర్ కరెంట్‌గా ప్రవహిస్తారు. ఆ తర్వాత అదే పిక్సార్ యానిమేషన్ స్టుడియోస్ 'ఫైండింగ్ డోరీ'ని ప్రకటించింది. మతిమరుపున్న ఓ నీలి చేప తన ఆవాసానికి తిరిగి చేరుకోగలుగుతుందా లేదా అనేది కథ. ఈ సినిమా కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్నవారున్నారు. ఎందుకంటే 'ఫైండింగ్ నెమో' వచ్చి దాదాపు 13 ఏళ్లు కావస్తోంది.

'డెస్పికబుల్ మీ'తో ఓ సూపర్ విలన్-హీరో పాత్రను సృష్టించి కొత్త కాన్సెప్ట్‌కు ప్రాణం పోసిన ఇల్యూమినేషన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆ తర్వాత 'మినియన్స్ స్పిన్ ఆఫ్'తో ప్రేక్షకుల్ని కేరింతలతో గిరికీలు కొట్టించింది. ఈ వేసవిలో 'ది సీక్రెట్ లైఫ్ ఆఫ్ పెట్స్' అనే పేరుతో పెంపుడు జంతువుల రహస్య జీవితం ఎలా ఉంటుందోనంటూ మరో యానిమేషన్ మ్యాజిక్‌తో ముందుకొస్తోంది.

'ఐస్ ఏజ్' సిరీస్ మరో సీక్వెల్‌గా వస్తున్న కొల్లిజన్ కోర్స్ కూడా త్వరలో విడుదల కానుంది. 'బ్లూ స్కై' స్టుడియో మరోసారి ఐస్ ఏజ్‌ను నమ్ముకుంది. మమ్మోత్, సేబర్ టూత్, స్లాత్‌ల బృందం మంచు యుగం నాటి వైపరీత్యాల నుంచి బయటపడే మనుగడ పోరాటమే కథాంశాలు. అయితే సోరాట్ అనే ఓ చిన్నిజీవి పాత్రతో కథలో కీలక మలుపులుంటాయి. ఇప్పుడు రాబోతున్న కొల్లిజన్ కోర్స్ సీక్వెల్‌ను కూడా ఈ జీవి అంతరిక్షంలో చేసే తప్పిదాల వల్లే లాంచ్ చేయనున్నట్టు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఈ చిత్రాలతో వేసవి సెలవుల సందడి ముగిశాక మరిన్ని యానిమేషన్ చిత్రాలు ఈ ఏడాదిన చిన్నారుల్ని ఉక్కిరిబిక్కిరి చేయనున్నాయి. మ్యాజిక్ వయోలిన్‌తో కూబో అనే బాలుడు చేసే సాహస యాత్ర 'కూబో అండ్ ది టూ స్ట్రింగ్స్', పిల్లల్ని ఎత్తుకుపోతాయని చెప్పి భయపెట్టే పక్షులు డెలివరీ బాయ్‌ల అవతారమెత్తిన 'స్టార్క్స్', సముద్ర యానంలో తమ పూర్వీకుల సామర్థ్యాన్ని తన ద్వారా నిరూపించాలనుకునే 'మోనా', నాన్‌స్టాప్ కామెడీతో డ్యాన్స్ చేయించే 'ట్రోల్స్', ఆ తర్వాత సంగీత టాలెంట్ షోతో హుషారెత్తించే 'సింగ్' ఇలా ఈ ఏడాదంతా యానిమేషన్ చిత్రాలు గతంలో లేనంతగా బ్రేక్ లేని వినోదాన్ని చిన్నారులకు గిఫ్ట్ చేస్తున్నాయి.

త్వరలో మన దేశం కామిక్ హీరోగా 'కెప్టెన్ ఇండియా' యానిమేషన్ చిత్రంగా రాబోతోంది. చిన్నారుల స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ గాత్రదానం చేస్తున్నాడు. మోషన్ పిక్సెల్ కార్పొరేషన్, కార్నర్ స్టోన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆఫ్ ఇండియా దీన్ని తెరకెక్కించనున్నాయి. కార్టూన్ చిత్రాల దర్శకుడు మ్యాన్నీ బైన్స్ ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు చూస్తున్నారు. పినాకీ ఘోష్ కథను అందించారు. అనేక అంశాలను పిల్లలకు అర్థమయ్యేలా యానిమేషన్ కార్టూన్ సినిమాలు బోధిస్తున్నాయనే చెప్పొచ్చు. ఊహలకు రెక్కలిచ్చినా కూడా వాటిలోని సవాల్, మానసికత, పోరాటం, ధర్మం, న్యాయం, వ్యవహారం, నీతి మాత్రం వాస్తవ జీవితానికి, యదార్థ ప్రపంచానికి చాలా చాలా దగ్గరగా ఉంటుంది. మనం చిన్నారులకు అర్థమయ్యేలా వివరించలేని, చెప్పలేని విషయాల్ని బోధించే బాధ్యత ఓ రకంగా ఇవి మోస్తున్నట్టు భావించవచ్చు. అయితే అన్ని చిత్రాలు కూడా నీతి బోధలతో నిండి ఉండవు. కొన్ని కేవలం వినోద ప్రధానంగానే సాగుతాయి. టీవీ కార్టూన్ ప్రోగ్రామ్‌ల నుండి ఎలాను పిల్లల్ని నియంత్రించలేం. కనీసం థియేటర్‌కు వెళ్లి చూసే సినిమానైనా ఎంచుకునే వెసులుబాటు ఉంటుంది. లేదా సీడీలైనా తెచ్చే బాధ్యత పెద్దలదే కాబట్టి యానిమేషన్ సినిమాల విషయంలో పెద్ద సమస్య ఉండదు. ఇప్పటి వరకు అసలా చిత్రాల్నే చూడని వాళ్లు ఓ సారి తీరిక చూసుకుని వీక్షిస్తే ఈ సారి టీవీలో ఆ సినిమాలు వచ్చిన ప్రతిసారి కదలకుండా టీవీలకు పిల్లలతో పాటు అతుక్కుపోతారు.



ఇలా చూడకండే..!

టీవీకి అతుక్కుపోతారనే మాట వింటుంటాం. కానీ న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ ప్రాంతానికి చెందిన అలెజాండ్రా ఎజె ఫ్రాగొసొ (25)ను మాత్రం టీవీని కళ్లకు టేప్ వేసుకున్నాడనొచ్చు. రోజులో చాలా భాగం ఇతను టీవీ ముందే గడిపేస్తాడు. ఈ హాబీతోనే ఈ మధ్య సైబర్ లింక్ అనే బహుళజాతి సంస్థ నిర్వహించిన ఓ కాంటెస్టులో పాల్గొని విజేతగా నిలిచాడు. తనకిష్టమైన గేమ్ ఆఫ్ థ్రోన్స్, కర్బ్ యువర్ ఎన్‌థ్యూజియాజమ్, బ్యాటిల్ స్టార్ గెలాక్టికా, బాబ్స్ బర్గర్ వంటి టీవీ షోలను ఏ బ్రేక్ లేకుండా వరసగా 94 గంటలపాటు చూసి గిన్నీస్ రికార్డుకెక్కాడు. అంత సేపు చూడటం ప్రమాదమంటారు. అలెజాండ్రా ఫీట్ ముగిశాక అతడి శారీరక, మానసిక స్థితిగతులపై పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండె సాధారణ స్థాయి కంటే ఎక్కువగా కొట్టుకుంటోందని గుర్తించారు. చిత్తభ్రాంతులకు లోనవడం, అసంకల్పితంగా కళ్లు తెరుచుకుని ఉండే తీవ్రమైన లక్షణాలను అతడిలో గమనించారు. 2014లో చైనాలో ఫుట్‌బాల్ వరల్డ్ కప్ వీక్షకులపై నిర్వహించిన ఓ సర్వేలో నిరవధికంగా మ్యాచ్‌ల్ని వీక్షించిన కొందరు ప్రాణాపాయ బ్రెయిన్ స్ట్రోక్‌లకి, అధిక గుండెపోటుకి గురయ్యారని తేలింది. టీవీకి అతుక్కుపోవడం అంత మంచిది కాదంటారు వైద్యులు

తిండీ తిప్పలు..

డేనియల్ పెన్నాక్ చిప్స్, సాసేజ్ వంటి చిరుతిళ్లతో 22 ఏళ్లు లాగించేశాడు. ఇద్దరు బిడ్డల తండ్రి అయినా కూడా ఇలా ఆరోగ్యాన్ని పాడు చేసుకోడానికో కారణం ఉంది. చిన్నతనంలో సాధారణ ఆహార అలవాటుగా ఉన్నా నాలుగేళ్లకు చిరుతిళ్లపై మోజు పెరిగింది. చిరుతిళ్లుతప్ప మరేదీ తీసుకోనంటూ మారాం చేయడం మొదలెట్టేశాడు. పెంకితనం ఎక్కువయ్యే సరికి డేనియల్ తల్లికి అతడు పూర్తిగా ఆహారం తీసుకోవడం ఎక్కడ మానేస్తాడో అని ప్రతిరోజూ సాయంత్రం డేనియల్‌కి ఇష్టమైన చిప్స్, సాసేజస్‌ని కొనిపెట్టేది. ఈ జంక్ ఫుడ్ అలవాటు ఇప్పటికీ డేనియల్‌ని వీడలేదు.

చిన్నప్పుడు కూరగాయలు, ఆక్కూరలతో భోజనం చేసిన దాఖలాలు కూడా లేవంటాడు డేనియల్. తల్లిదండ్రులు ఎప్పుడైనా యాపిల్, అరటి పండ్లను తినమని బలవంత పెట్టినా అవి డేనియల్‌కి రుచించేవి కావు. ఓ సారి పళ్లుతిని పడకపోవడంతో ఇక పూర్తిగా వాటిని తీసుకోవడం మానేశాడు. అప్పటి నుంచీ తన అల్పాహారం, భోజనం అన్నీ జంక్ ఫుడ్స్‌తో లాగించేయడంతో తన బరువు 102 కిలోలకి చేరుకుంది.

వింత లోకం

బొమ్మల భాష

ప్రపంచాన్నంతా చుట్టి రావడం ఓ సవాల్ అయితే స్థానిక భాషలు రాక పడే తిప్పలు మరో సవాల్. ప్రపంచ యాత్రికులు జార్జ్ హార్న్, ఫ్లోరియన్ న్యాస్ట్‌లకి కూడా ఇలాంటి ఇబ్బందులు బోలెడు వచ్చాయి. 2013లో ఆసియా ఖండాన్ని చుట్టొచ్చే పనిలో పడ్డ ఇద్దరూ ఓ మారుమూల గ్రామానికి చేరుకున్నారు. కనీస వసతులు కూడా లేని ఆ గ్రామంలో స్థానికులను భోజనం, వసతి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకోడానికి ప్రయాస పడాల్సొచ్చింది. అపుడో మెరుపులాంటి ఆలోచన తట్టింది వారికి. మాటలతో పనిలేకుండా కొన్ని బొమ్మలను చూపి విషయం రాబట్టొచ్చు కదా అనుకున్నారు. వాళ్లు ధరించే టీషర్ట్‌పై యాత్రల్లో ఎదురయ్యే ప్రతి అవసరానికి సంబంధించిన ఐకాన్లను అచ్చు వేశారు. వాటిని వియత్నాంలోని ఓ కుగ్రామంలోను, నార్వేలోని ఓ మహానగరంలోను ఉపయోగించారు. ఐకాన్ మీద వేలు పెట్టి చూపించగానే ఎవరి భాషలో, యాసలో వాళ్లు 'ఓ అదా' అనుకుని చిరునామా చెప్పారట. ఈ టీషర్ట్‌లను మిగతా వాళ్లకు అమ్మి ప్రయాణ ఖర్చులు చూసుకుంటున్నారు. ఈ టీ షర్ట్‌లపై మంచినీటి ట్యాప్, బస్సు, గడియారం, లాడ్జి తదితర బొమ్మలను ముద్రిస్తారు. ఐకాన్ స్పీక్ వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించారు.

బైక్ కీ అంత మొబైల్

పెద్ద స్క్రీన్‌లుండే టచ్ ఫోన్‌లకు ఫిదా అయిపోయేవాళ్లు చాలామందే. బటన్ ఫోన్ మాటెత్తేవారు ఎవరుంటారు అనుకుంటే పొరబాటే! జాన్‌కో ఫ్లయ్ ఫోన్‌లనే బుల్లి మొబైల్స్ అమ్మకాలకు అడ్డూఆపూ ఉండటంలేదు. బ్రిటన్‌కి చెందిన జిని మొబైల్స్ లిమిటెడ్ కంపెనీ ఈ ఫోన్ల తయారీని 2013లో మొదలు పెట్టింది. 71.8 మి.మీ పొడవు, 23.5 మి.మీ వెడల్పు ఉండే జాన్‌కో ఫ్లై ప్రపంచంలోనే అతి చిన్న మొబైల్ ఫోన్‌గా రికార్డుకెక్కింది. మొబైల్ మార్కెట్‌లో భూతద్దం వేసి వెతికినా కనబడని ఈ ఫోన్లు అమెజాన్, ఈ-బే వంటి ఆన్‌లైన్ వెబ్‌పోర్టర్లలో మాత్రమే లభిస్తున్నాయి. ఇవి శరీరంలో ఎక్కడైనా ఇమిడిపోతాయి. ఎంత చిన్నగా ఉంటాయంటే బైక్ కీ అంతే. శరీర అవయవాల ద్వారా అక్రమ రవాణా చేస్తున్న వస్తువులను ఇట్టే పసిగట్టేసే స్కానర్లు కూడా ఒక్కోసారి వీటి ఉనికిని గుర్తు పట్టలేవట. దీన్ని అనుకూలం చేసుకుని జైళ్లలోని ఖైదీలకు వివిధ మార్గాల్లో వీటిని చేరవేస్తున్నారు అక్రమార్కులు.

మనుషులు మారాలి

సూర్యుణ్ణి కొలుస్తూ గడియారం
గడియారన్ని కొలుస్తూ క్యాలెండరు
క్యాలెండర్ని కొలుస్తూ క్రీస్తుశకం
క్రీస్తు ముందు తర్వాత
పచ్చపచ్చగా కాలం బతికే ఉంది
బోధిసత్వుని బోధనలు
బీజపూరు సుల్తానుల ఆగడాలు
ఏ శకం వల్లించిన దాగని నిజాలు
తడితడిగా చేతికి అందిన సత్యాలు!
సమస్త లోకాల్ని ఏలే సూర్యుడు
తన పుట్టుక అస్తమయ కాలాన్ని
అటు యిటుగా ధృవీకరిస్తే
గడియారం నిజాన్ని నిలగడుతుంది
మనిషి అకృత్యాలు అరాచకాలు
నీడతో బాటు చిత్రీకరించబడతాయి!
పుష్పాల్ని తుంచితే
పుష్ప విలాపాలు
జలపాతంలో పడి నీళ్ళకు కాళ్ళిరిగితే
జల విలాపాలు
అంత సున్నితంగా
విలపించిన మానవహృదయాలు
సామూహిక హత్యల్లో
రక్తం ఏరై పారితే
సంతాపాలకే మాటల్ని కట్టబెట్టి
ద్రవించని హృదయాలు!
మట్టి ఏడుస్తుంది
గాలి ఏడుస్తుంది
నీరు ఏడుస్తుంది
మాది నిజాయితీ ఐనప్పుడు
మా తయారీ మనిషిలో
అవినీతి ఎందుకని విలపిస్తున్నాయి!
నేను మరణిస్తున్నాను
నాకు రక్షణేది అన్నప్పుడు
గాలి నీరు జొరబడి ప్రాణం పోస్తే
మనిషి ప్రవేశం చేసి అడ్డుతున్నాడు!
ప్రతి వాక్యంలో
కామా దగ్గర మనిషి హత్య
కామాల్లేని వాక్య నిర్మాణం చేబట్టలేమా?
మాట్లాడిన మాటల్లో
అన్నీ అర్ధ సత్యాలు
అబద్ధం కాని మాటలు మాట్లాడలేమా?

- అడిగోపుల వెంకటరత్నమ్
9848252946

పిడికిలి గర్జన

వేల వేల చుక్కలున్న ఆకాశలోకాన
చిందర వందరగా చీకట్లున్నట్లు
ప్రపంచం నలుమూలల్లో పేదరికం ఆనవాళ్ళు...

ఆలోచనలు సూచనలు
పథకాలు..పంథాలు..
స్వార్థ ప్రణాళికల పంజరంలో బంధీలవుతున్నప్పుడు
ప్రగతి ఫలిస్తుందని, జ్వలిస్తుందని
ఆలోచించడం అమాయకత్వమే అనబడుతుంది?
పేద తరుగుతుందని
బాధ కరుగుతుందని.
ఆశ పడ్డం నిరాశకాక మరేమవుతుందీ..?!

కసువు కోసం పశువులు
నూకలు కోసం కోళ్ళు, పిట్టలు....
ఆకుల కోసం ఆకలితో కేకలు వేస్తున్న మేకల్లాంటి
బీదలు..
ఆకలి సర్పం కాటేస్తుంటే
ఎన్నో మొగ్గలు మరణించడం లేదూ..
కండరాళ్ళ ఆచూకి లేని
తిండిలేని ఎముకల గూళ్ళ శరీరాలు
ఎన్ని...ఎన్ని...???
ఎంగిలి విస్తళ్ళ వైపు చూసే వెర్రి చూపులు
కాలేదు...

పొట్టి ప్రభాతాలున్న ఏమి ఫలం..!?
'పోటి' సామ్య వాద సమాజాన
సుప్రభాతం గుడెసె గుమ్మాన్ని పలకరించనప్పుడు
పిడస ముద్దకై పాకులాడే పిడికిళ్ళు ఫిరంగులై
గర్జిస్తున్నాయ్.
నంగి నాటకాల నాయకత్వాన్ని
బూటకపు యంత్రాంగాల పిచ్చి మొక్కల్ని
పీకిపారేసే...
అసలు ప్రయత్నం ఆరంభమయ్యింది...
అదిగో..అదిగో..అదిగో.. అనలపతాక

- పల్లిపట్టు నాగరాజు
9989400881

చల్లటి మంచి నీళ్లు, కొబ్బరినీళ్లు, మజ్జిగ లాంటివి మాత్రమే ఆరోగ్యాని
ప్రపంచీకరణ దృష్ట్యా మనుషుల అలవాట్లలోనూ మార్పులు చోటు చేసుకు
కంపెనీలు తయారుచేసే రకరకాల కూల్‌డ్రింక్స్ నాలుకకి రుచితోపాటు,
వివిధ రంగుల్లో ఆకర్షణీయమైన బాటిళ్లలో లభిస్తున్న కూల్‌డ్రింక్స్‌ని విపరీ
అయితే వీటివల్ల మనకు కలిగే లాభాలు నష్టాలుకూడా తెలుసుకుంటే మన
రావొచ్చు.

కూల్‌డ్రింక్స్‌తో

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది నిన్నటి సూక్తి. మీ రోగమే మా భాగ్యం అనేది నేటి సూక్తి.

బహుళజాతి కంపెనీలు కూల్ డ్రింక్స్ ద్వారా మనకు రకరకాల జబ్బులనిచ్చి సంవత్సరానికి పద్దెనిమిది వేల కోట్ల రూపాయల్ని దోచుకుంటున్నాయి. కూల్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా ప్రతి సంవత్సరం లక్షా 80వేల మంది చనిపోతున్నారనేది 'హార్వార్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్' సర్వే నివేదికలు వెల్లడించాయంటే ఇవి ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (who) కూల్ డ్రింక్స్‌ను స్లో పాయిజన్‌గా ప్రకటించింది. కూల్‌డ్రింక్స్ బాటిల్ మూతపై హెచ్చరికను చదివి వీటిని తీసుకోవాలని కోరినా కూల్‌డ్రింక్స్ తీసుకునే వారి సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. కూల్‌డ్రింక్స్ తాగడం ఆరోగ్యానికి హానికరమని ఎన్ని ప్రకటనలు వచ్చినా అవి ప్రజలకి చేరువ కాలేకపోతున్నాయి. చల్లదనంతో పాటు వివిధ ఫ్లేవర్లలో తియ్యగా రుచికరంగా ఉండడంతో చాలామంది ఇవి ఆరోగ్యానికి ప్రమాదకరమనే విషయాన్ని పక్కనపెట్టేస్తున్నారు.

తియ్యటి విషం



ప్రపంచంలో పంచదార ఎక్కువగా ఉపయోగించేది కూల్‌డ్రింక్స్ తయారు చేసే కంపెనీలంటే అతిశయోక్తి కాదు. ఇది గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌ల సమ్మేళనం. గ్లూకోజ్ శరీరంలోని ప్రతి సెల్‌ను ప్రభావితం చేస్తే, ఫ్రక్టోజ్ లివర్ మీద ప్రభావాన్ని చూపిస్తుంది. పొట్ట చుట్టూ ప్రమాదకరమైన 'కొవ్వు' తయారు కావటానికి కూడా ఫ్రక్టోజ్ కారణమవుతుంది. మన శరీరానికి తగినంత షుగర్ అందాలనే ఒక అపోహ ప్రజల్లో నాటుకు పోవడంతో కొన్ని చోట్ల కూల్ డ్రింక్స్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఇదొక మూఢనమ్మకం మాత్రమే. నిజానికి మానవ శరీరానికి పంచదార ఏ మాత్రం అవసరం లేదు.

సమస్యలు అధికం

పంచదార ఎక్కువగా తీసుకోవడం ద్వారా ఆ ప్రభావం నాడీమండలం మీద పడుతుంది. శరీరంలోని కాల్షియం సమతుల్యతను దెబ్బతీస్తుంది. మన శరీరానికి సరిపడే గ్లూకోజ్ సాధారణంగా కూరగాయలు, పండ్లు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాల ద్వారా సమకూరుతుంది. అదనంగా మారకుండా వుండటానికి శరీరం వివిధ భాగాల నుండి సోడియం, మెగ్నీషియం, పొటాషియం ఎముకల నుండి కాల్షియంలను గ్రహిస్తుంది. ఆహారంలో గ్లూకోజ్ శాతం ఎక్కువడం వల్ల గ్లూటామిక్ ఆమ్లం, 'బి' విటమిన్లు తగ్గిపోతాయి. ఇవి తక్కువవడం వలన పిండి పదార్థాలు అసంపూర్తిగా జీర్ణమయ్యి, లాక్టిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పన్నమవుతుంది. లాక్టిక్ ఆమ్లం ఎక్కువయితే మెదడుకు ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా రోగ నిరోధక శక్తి క్షీణించి శరీరం దారుఢ్యాన్ని కోల్పోతుంది. ఇవన్నీ శారీరక సమస్యలు మాత్రమే.

మానసిక సమస్యలు



చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల అలసట, నరాల బలహీనత,దిగులు,చిరాకు ఎక్కువ అవటం, శ్రద్ధ, ఆసక్తి తగ్గిపోవటం వంటి మానసిక సమస్యలతో

పాటు రక్తపోటులో మార్పులు,
ఎన్నో అనర్థాలు మన శరీరంలో
భారతీయులు ఆహార పదార్థా
వినియోగించేవారు. వైజ్ఞానికంగా క
పోషక విలువలు ఎక్కువగా ఉన్నట్లు
సమ్మేళనంతో బెల్లం వాడడం వల్ల
తేలింది.

నిజమైన అభివృద్ధి అంటే వీళ్ల
కల్పించడం. ఎక్కువ మంది పనివా
తయారీని ప్రభుత్వం ప్రోత్సహించా

కూల్‌డ్రింక్స్‌లో విషపూరిత

ఫాస్ఫారిక్ ఆసిడ్: కూల్‌డ్రింక్స్‌లో ఫ్లేవర్‌ను కలిగించడానికి ఈ ఆమ్లాన్ని ఉపయోగిస్తారు. ఇది కాల్షియంను అబ్జార్బ్ చేస్తుంది తద్వారా ఆస్టియోపొరోసిస్,
క్యావిటి ఇంకా అనేక రకాల జ
ఎముకలు మెత్తబడతాయి. జీర్ణ

ఆల్టర్‌నేటివ్ స్వీట్: కృత్రిమ తీపిని
కూల్‌డ్రింక్స్‌లో వాడతారు. ఇది
(రుచి గ్రంథులు)ని ప్రేరిపిస్తుం
ద్వారా 92 రకాల జబ్బులకు కా
కోల్పోవటం, థైరాయిడ్ సిస్టమ్
శక్తిని కోల్పోవుటం, తలనొప్పి,
దిగ్భ్రాంతికి గురవడం, క్యాన్సర్,
లోపాలు, అల్జీమర్స్, మల్టిపుల్
జబ్బులకి కారణమవుతున్నాయి

కెఫిన్: చాలా రకాల కూల్‌డ్రింక్స్ కె

ర శీతల పానీయాలు.
న్నాయి. బహుళజాతి
ల్లదనాన్నిస్తుండటంతో
తంగా కొనేస్తున్నాం.
ఆలోచనల్లో మార్పు

చేటే

ఎముకలు మెత్తబడటం వంటి
సంభవిస్తాయి.
నూ బెల్లాన్ని ఎక్కువగా
డా పంచదార కంటే బెల్లంలో
రుజువులున్నాయి. ఈ రెండిటి
ఎన్నో ఉపయోగాలున్నాయని

నంత ఎక్కువ మందికి ఉపాధి
కు అవసరమైన బెల్లం
).

ైన ఆమ్లాలు



ళ్ళలకు దారి తీస్తుంది.
క్రియ దెబ్బతింటుంది.
కలిగించటానికి దీనిని
నాలుక మీద ఉన్న 'టేస్ట్ బడ్స్'
. ఇవి మన శరీరంలోకి చేరటం
రణమవుతున్నాయి. జ్ఞాపకశక్తి
దెబ్బతినడం, స్త్రీలు గర్భధారణ
ప్రెషన్ ,బెంగ, అధికబరువు,
పుట్టిన బిడ్డల్లో అవయవ
ఫిరోసిస్. మొదలైన ఎన్నో
న్‌ను కలిగి ఉంటాయి. అధిక

'శుభ్రత'కు కూల్‌డ్రింక్స్

1.15 శాతం ఎథనాల్ కలిగుండే కూల్‌డ్రింక్‌తో
2.టాయిలెట్స్‌ను శుభ్రం చేసుకోవచ్చు.
3.తుప్పు పట్టిన పాత్రలను శుభ్రం చేసుకోవచ్చు.
4.కారు బ్యాటరీని శుభ్రం చేసుకోవచ్చు.
5.తుప్పుపట్టిన బోల్టులను లూజు చేసుకోవచ్చు.
6.తెల్లని దుస్తులపై పడిన గ్రీజు మరకలను కూడా శుభ్రం చేసుకోవచ్చు.

అంటే కూల్‌డ్రింక్స్ వల్ల మన శరీరానికి కలిగే లాభాల కంటే నష్టాలెన్నో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా శరీరానికి హాని కలిగించే ఆమ్లాలున్న కూల్‌డ్రింక్స్‌కి గుడ్ బై చెప్పి చల్లటి కొబ్బరినీళ్లు, మజ్జిగతో దప్పికను తగ్గించుకుందాం!



ఫ్లేవర్‌ను కలిగించటానికి కూల్‌డ్రింక్స్‌లోనూ, అలర్ట్‌నెస్ కలిగించటానికి ఎనర్జీ డ్రింక్స్‌లోనూ కెఫిన్‌ని వాడతారు. దీని మోతాదు మానవ శరీరంలో ఎక్కువైతే మనిషి మరణించే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తల పరిశోధనల్లో తేలింది.

అమెరికా, యూరప్ దేశాల్లో 88 పిపిఎంల కన్నా తక్కువ కెఫిన్‌ను కూల్‌డ్రింకుల్లో కలుపుతారు. భారత్‌లో మాత్రం 111 పిపిఎమ్ వరకు కెఫిన్‌ను కలుపుతారు. దీని వల్ల బి.పి, హార్ట్ ఎటాక్, గౌట్ ఎటాక్, ఆడవారిలో బ్రెస్ట్ టిష్యూ సిస్ట్, అజీర్తి, తలనొప్పి, గర్భధారణ శక్తి తగ్గుదల, టైప్-2 మధుమేహం, ఎలర్జీ, డిప్రెషన్, ఎముకలు విరుగుట, చర్మ సమస్యలకు వంటి రోగాల బారిన పడుతున్నాం.

సోడియం బెన్‌జోట్: దీన్ని కూల్‌డ్రింక్స్‌లలో ప్రిజర్వేటివ్‌గా వాడతారు. దీన్ని సోడియం సాల్ట్ ఆఫ్ బెన్‌జోయల్ ఆసిడ్‌గా పిలుస్తారు. ఇది శరీరంలోని కణాలకు చేరడం ద్వారా శ్వాస సంబంధిత వ్యాధులు, కేంద్ర నాడీవ్యవస్థకు సంబంధించిన వ్యాధులు, జ్వరం, అధిక రక్తపోటు, మానసిక స్థితిలో మార్పులు, రక్తహీనత, renaldis- depression, మగత, ఆస్తమా, మొదలగు జబ్బులు అధికమవుతున్నాయి.

తగ్గుతున్న నీటి శాతం

మన జాతి సహజ సంపదైన 'నీటిని' బహుళజాతి కంపెనీలు విచ్చలవిడిగా తమ ఉత్పత్తుల తయారీకి ఖర్చుచేస్తున్నాయి. యాంత్రికంగా భూమి నుండి అధిక నీటిని తవ్వడంతో రోజురోజుకీ నీరు అడుగంటిపోతోంది.

ప్రభుత్వం కూడా ఈ విషయాలేవీ పట్టనట్టే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. దాదాపు రెండు లక్షల గ్రామాల్లో అంటే 33 కోట్ల మంది ప్రజలకు త్రాగునీటిని ఇప్పటికీ ప్రభుత్వాలు అందించలేకపోయాయి. బహుళజాతి కంపెనీలకు మాత్రం భూమినుండి ఇష్టం వచ్చినట్టు నీరు తీసుకునేందుకు పర్మిషన్ ఇవ్వటం సిగ్గుచేటు. ఇది చాలదన్నట్టు సామాన్యుడు వాడుకునే కుళాయి నీళ్లను కూడా కూల్‌డ్రింక్స్ తయారు చేసే కంపెనీలే ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. దీనిలో క్లోరిన్‌తో పాటు అనేక ఆర్గానిక్ కలుషితాలు ఉంటున్నాయి. మనకి సంక్రమిస్తున్న జబ్బులకు 90 శాతం కలుషిత నీరే కారణమవుతోంది.

ఒబెసిటి: ఒబెసిటికి 85 శాతం కూల్ డ్రింక్స్ కారణమవుతున్నాయని వైద్య పరిశోధనల్లో వెల్లడైంది. ప్రస్తుత ఆహార అలవాట్లతో ప్రతి ముగ్గురిలో ఇద్దరికి ఒబెసిటి వస్తోంది. దీని వలన టైప్-2 మధుమేహం, గుండెజబ్బులు, హై.బి.పి, ఫ్యాటీ లివర్ సమస్యలు క్యాన్సర్, అర్థరైటిస్, ఇన్‌ఫెర్టిలిటీ, నడుము నొప్పిలను క్రూల్‌డ్రింక్స్ ద్వారా మనమే తెచ్చుకుంటున్నాం.

డీహైడ్రేషన్: కూల్‌డ్రింక్స్‌లలో షుగర్, సోడియం మరియు కెఫిన్‌లను వాడటం వల్ల అది డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది. వీటిని దీర్ఘకాలం తీసుకోవడం ద్వారా ఈ సమస్య క్రానిక్ డీ హైడ్రేషన్‌గా మారుతుంది.

బ్రెయిన్‌పై ఎఫెక్ట్: కూల్‌డ్రింక్స్ తాగటం వల్ల మెదడు యొక్క ప్రోటీన్ లెవల్స్ తగ్గుతాయి. ఇది హైపర్ యాక్టివిటీకి దారి తీస్తుంది. అల్జీమర్స్ వ్యాధిని కలుగజేస్తుంది.

ఏజింగ్ సమస్య: కూల్‌డ్రింక్స్ తయారీలో భాగమైన ప్రాసెసింగ్ ప్రక్రియలో ఫాస్ఫేట్స్‌ను వాడతారు. ఇవి మన శరీరంపై త్వరగా ముడతల్ని కలిగిస్తాయి. ఇదే కాకుండా క్రానిక్ జబ్బులను, కిడ్నీ మరియు కార్డియో వాస్క్యులర్‌సమస్యల్ని కలిగిస్తాయి.

శారీరక మార్పులు: 9 నుండి 14 సంవత్సరాల వయస్సున్న 5,583 మంది అమ్మాయిల మీద హార్వర్డ్ మెడికల్ స్కూల్ వారు రీసెర్చ్ చేసారు. కూల్‌డ్రింక్స్ తీసుకోని అమ్మాయిల కంటే వీటిని తీసుకునే అమ్మాయిల్లో మొదటి పీరియడ్స్ ముందుగానే వచ్చినట్లు పరిశోధనల్లో తేలింది. ఈ లక్షణాలు క్యాన్సర్‌కు దారితీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

-జె.వి.వి.



పాలెగాడు

నవల అనగానే ఏదో ఒక సామాజిక అంశమో, రాజకీయ అంశాన్నో కథా వస్తువుగా తీసుకొని అనేక నవలలు వస్తుంటాయి. కానీ స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటిష్ వారిని ఎదిరించి వారి చేతిలో చనిపోయిన ఒక అసాధారణ ధైర్యశాలి చరిత్రను తవ్వి కథావస్తువుగా స్వీకరించి 'పాలెగాడు' అనే పేరుతో రచించారు యస్.డి.వి. అజీజ్. రాయలసీమలోని ఒక సామంతరాజు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి క్రీ.శ1846లోనే అప్పటి ఇంగ్లీషు దొరలను వీరోచితంగా పోరాడిన విధానం, వీర మరణం పొందిన విధానాన్ని తెలియజేసే కథ పాలెగాడు.

ఈ కథ చారిత్రాత్మక అంశం మరియు రాయలసీమ ప్రాంతపు కథ కావటం వల్ల మనకు కథలో రాయలసీమ పదాలు చాలా కనబడతాయి. ప్రతి సన్నివేశంలో ఆ ప్రాంత పౌరుషాన్ని చూడవచ్చు. నవల ప్రారంభం నుంచి చివరి వరకు ఆనాటి పరిస్థితులు, ఆచారాలు ఈనాడు మన కళ్ళ ముందుంచారు రచయిత. ఇందులో ప్రధాన పాత్ర నరసింహారెడ్డి. ఆయన సహాయకులుగా గోసాయి వెంకన్న, ఓబయ్య ఖాసీం వంటి పాత్రలు మనకు కనిపిస్తాయి. మరియు ఈ ఉద్యమానికి తుది దాక తమ తోడ్పాటునిచ్చే పాత్రలో నారాయణ రాజు, పాపాఖాన్ వంటి జమీందారులను చూడవచ్చు. ప్రతి సన్నివేశంలో ఆనాడు ఆంగ్లేయులు గ్రామాల మీద, గ్రామ ప్రజల మీద పడి ఏ విధంగా ధన, మాన, ప్రాణాలను దోచుకునేవారో... ఎవరైనా అడ్డు తగిలితే వారిని దేశ ద్రోహులుగా చిత్రీకరించి క్రూరంగా శిక్షించి సంహరించేటటువంటి అంశాలను కళ్లకు కట్టారు రచయిత. నవల జాతరతో ప్రారంభం అవుతుంది. ఆ జాతరలో జరిగే సంఘటనల్లో పోతులను బలివ్వటం వంటి సంఘటనలను హృద్యంగా మలిచారు. ఇలా మొదలైన కథ రకరకాల మలుపులు తిరుగుతుంది. ఆంగ్లేయులు నరసింహా రెడ్డిని బంధించటం... వారి కుటుంబాన్ని ఆంగ్లేయులు హింసించటం వంటి అంశాలను హృదయానికి హత్తుకొనేట్లు రాశారు. చివరలో మరణ శిక్ష అమలు.. గ్రామ ప్రజల విషాదం వంటి అంశాలను వ్యక్తపరిచిన విధానం పాఠకులు చదవాల్సిందే. సాధారణ అంశాలను తీసుకుని నవలగా రాసి మెప్పించటం కన్నా చారిత్రాత్మకంగా అంతగా వెలుగులోకి రాని వ్యక్తుల గురించి, వారి పోరాటాల గురించి వారి సాహసాల గురించి నవలను రాయడం విశేషం. ఇంతటి గొప్ప అంశాన్ని పాలెగాడు నవల రూపంలో తేవడంలో రచయిత విజయం సాధించారని చెప్పవచ్చు.

- విష్ణుభొట్ల రామకృష్ణ



పాలెగాడు
రచయిత: యస్.డి.వి. అజీజ్
వెల: 150/-
పేజీలు: 180/-
ప్రతులకు: యస్.డి.వి. అజీజ్,
46/634, బుధవార పేట, కర్నూలు

'నిశ్చల'మైన ప్రేమకథ

'నిశ్చలమైన.. స్వచ్ఛమైన ప్రేమకథ... ఉండవల్లి.ఎం రాసిన ఈ నవల. చక్కని ఇతివృత్తాన్ని ఎంచుకున్నారు. కాలేజీ నేపథ్యంలో జరిగే ప్రేమలు... అది దాటి బయటికొస్తే సమాజంలో ఎదురయ్యే సమస్యల సుడిగుండాలు... వాటిని ఎదుర్కొని నిలబడగలిగే ఆత్మవిశ్వాసం... నలుగురికీ స్ఫూర్తినిచ్చే ఆదర్శవంతమైన జీవితం... వెరసి ఒక మధ్య తరగతి యువతి జీవితంలో ఎదురైన అనేక కోణాలను రచయిత చక్కని శైలితో అక్షరీకరించారు. ముఖ్యంగా కథానాయిక నిశ్చల పాత్ర చిత్రీకరణలో తొణకని వ్యక్తిత్వాన్ని నిండుగా నింపారు. మిగతా కథంతా ఈ పాత్రను అల్లుకొనే వుంటుంది గనుక ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది.

అందం, అణకువ, ఆత్మాభిమానం, తొణకని వ్యక్తిత్వం వున్న మధ్యతరగతి అమ్మాయి నిశ్చల. అనుకోకుండా ప్రేమలో పడుతుంది. సంతోష్‌ని గాఢంగా ప్రేమించింది. అంతకుమించి అతణ్ణి ప్రగాఢంగా విశ్వసించింది. మనసైన వాడితో జీవితాన్ని పంచుకోవాలనుకుంటుంది. తల్లిదండ్రులు తమ ప్రేమను అంగీకరించరని భావించి హైదరాబాద్ వెళ్లడానికి నిశ్చయించుకొని రైలెక్కుతారు. మధ్యలో ఊహించని విధంగా సంతోష్ అదృశ్యమయ్యాడు. కోటి ఆశలతో వచ్చి, మూడుముళ్ల బంధంతో ఒక్కటై, సంతోషంగా జీవించాలనుకున్న నిశ్చలకు సంతోష్ అదృశ్యం ఒక మిస్టరీలా మారుతుంది. ఏం చేయాలో తెలియని అయోమయంలో ఉన్న ఆమెను ఓ రిక్షావాడు మోసం చేసి వ్యభిచార వాటికకు చేర్చుతాడు. వ్యభిచార గృహాన్ని నడిపే పానకాలమ్మ ఘాతుకానికి నిశ్చల బలైపోతుంది. ఎలాగైనా అక్కడినుంచి తప్పించుకోవాలనుకున్న ఆమెకు నీల సహాయం చేస్తుంది. అక్కడి నుంచి తప్పించుకున్న నిశ్చల విశాఖపట్నం చేరుకుంటుంది. అక్కడ అనుకోకుండా కలిసిన తన క్లాస్‌మేట్ భాస్కర్ ఆశ్రయం పొందుతుంది. వారి మధ్య జరిగిన అనేక సంఘటనల నేపథ్యంలో అతనికి చెప్పకుండా అక్కడినుంచి చెన్నైకి బయలుదేరుతుంది. ఓ మోసగాడి వలలో చిక్కుకుని ఇంటినుంచి వెళ్లిపోతున్న భాస్కర్ చెల్లెలు ట్రైన్‌లో కనిపిస్తుంది. విషయం తెలుసుకొని అతడి మోసాన్ని బయటపెట్టి, ఆమెను క్షేమంగా ఇంటికి పంపిస్తుంది. అదే ట్రైన్‌లో ప్రయాణం చేస్తున్న విశ్వం అనే వ్యక్తి నిశ్చల కథనంతా తెలుసుకొని, తన గురించీ చెబుతాడు. నన్ను నమ్మి నాతో వస్తే నీకో ఆధారం చూపుతానంటాడు. అతని మాటలను విశ్వసించిన నిశ్చల వాళ్ళింటికి వెళుతుంది. అక్కడి గిరిజన ప్రాంతమంతా తిరిగి, వారికి సేవ చేసేందుకు సిద్ధపడుతుంది. విశ్వంతో పాటు ఇతర స్నేహితులంతా అక్కడ కలుస్తారు. వారందరూ కలిసి ఏం చేశారు అనేది ఈ నవలకు ముగింపు. అయినవాళ్లకు దూరమై, ప్రేమించినవాడు ఏమయ్యాడో తెలియక ఒంటరిగా మిగిలిపోయిన నిశ్చల జీవితం ఏ మలుపు తిరుగుతుంది? ఆచూకీ తెలియకుండా పోయిన సంతోష్ ఏమయ్యాడు? నిశ్చల కుటుంబ పరిస్థితులు ఎటువంటి మలుపు తిరిగాయి? నిశ్చల ఆధ్వర్యంలో నడిచే 'హ్యూమన్ టవర్స్' పరిస్థితి ఏమయింది? వంటి అనేక ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం... ఈ నవలను చివరి వరకు చదవడమే.

-రాజాబాబు కంచర్ల



నిశ్చల
రచయిత: ఉండవల్లి.ఎమ్
పేజీలు: 188/-, **వెల:** 100/-
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలల్లో

నవ్వుతూ బతకాలిరా!

మనమింకా మాట్లాడేంతగా ఊపిరితిత్తులు బలాన్ని కలిగిఉండక ముందు లక్షలాది ఏళ్ల క్రితం నవ్వు ద్వారానే ఒకరికొకరు సంబంధాల్ని ప్రకటించేవారట. నవ్వు అంశం ఎంతగా మన మెదళ్లలో తిష్ట వేసుకుందంటే 17 రోజులకే చంటి పిల్లలు నవ్వును వ్యక్తం చేయగలరు.

కేవలం జోక్స్ పేల్చితేనే నవ్వు విచ్చుకోదని పరిశోధనల్లో తేలింది. నవ్వుకు మానవ అనుబంధాలకు చాలా దగ్గరి సంబంధం ఉంది, ముఖంగా ఓ గుంపులో ఉన్నపుడు. పగలబడి నవ్వడం మనకే కాదు కోతులు, ఎలుకలు కూడా సంతోషాన్ని వ్యక్తం చేయడంలో ఎక్కువగా గొంతును పెగల్చగలవట.

మే మొదటి ఆదివారం నవ్వుల దినోత్సవం సందర్భంగా

హృదయ స్పందనల్ని ఉత్తేజం చేసి, ఆక్సిజన్ తీసుకునే శక్తిని పెంచి నవ్వు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే ఓ పావుగంట నవ్వితే 40 కేలరీలు ఖర్చవుతాయి. ఇదో మంచి వ్యాయామం.

ఉదయాన్నే లేవగానే ఓ మంచి కాఫీ తాగితే కలిగే ఉత్తేజం ఉదయాన్నే నవ్వే పనిపెట్టుకుంటే ఖర్చు లేకుండా సొంతం చేసుకోవచ్చు.

నవ్వుపై శాస్త్రీయంగా పరిశోధించడాన్ని గెలొటాలజీ అంటారు.

నవ్వుల్లో పల్టీలు కొడుతున్న ఓ సమూహాన్ని చూస్తే మీకు తెలీకుండానే నవ్వు పుట్టేస్తుంది కదా. దానికో కారణముంది. మీ ముఖ భాగాల్ని కదిల్చే కండరాలను నియంత్రించే మెదడులోని ప్రి-మోటార్ కార్టికల్ ప్రాంతాన్ని నవ్వు స్పందింపజేస్తుంది. ఆ స్పందనే మీలోను నవ్వును జనింపజేస్తుంది.

60, 70 ఏళ్ల వయసు వారు ఎక్కువగా నవ్వుతుంటే వారి మతిమరుపు కాస్త తగ్గుతుందని లోమా లిండా విశ్వవిద్యాలయ పరిశోధనలో రుజువైంది.

మనం విడిగా ఉన్నప్పటి కంటే గుంపుతో ఉన్నప్పుడే 30 రెట్లు ఎక్కువగా నవ్వే అవకాశం ఉంటుంది.

కాలిఫోర్నియా బెర్కలీ విశ్వవిద్యాలయానికి చెందిన ఓ సైకాలజీ ప్రొఫెసర్ చేసిన పరిశోధనలో తేలిన అంశమేమంటే ఏ జంటైతే ఎక్కువగా కలిసి నవ్వుతూ ఉంటారో వారి మధ్య బంధం మరింత బలపడుతుంది.

నవ్వు మనల్ని మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. అందుకే అమ్మాయే సన్నగా అరనవ్వే నవ్వగా మతి తప్పి కుర్రాళ్లే మంచాన పడ్డారే అనే పాటలు పుట్టుకొచ్చాయేమో.

గతేడాది ఏప్రిల్ 15న నాష్‌విల్లే నవ్వులతో రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించింది. 208 గంటల 16 నిమిషాలు ఆగకుండా కామెడీ స్టేజ్ షోను నిర్వహించారు.

ప్రజాకవి హల్ధార్ నాగ్



కఠినమైన పదాలతో పదప్రయోగాలతో పద్యాలు ఉండటంతో నిరక్షరాస్యులకి సాహిత్యం అందకుండా పోయింది. దీంతో గ్రామాల్లో సాహిత్యంపై ఆసక్తి చూపేవారూ కరువయ్యారు. నిరక్షరాస్యులకు కూడా తేలికగా అర్థమయ్యే రీతిలో వందల సంఖ్యలో పద్యాలు, పాటలు, రచించిన హల్ధార్ నాగ్ ఇప్పుడు ఓ ప్రజాకవి. అంతకు మించి అతనో పద్మశ్రీ అవార్డు గ్రహీత. పశ్చిమ ఒడిషా స్థానిక కోస్లీ భాషలో తను రచించిన పద్యాల సంకలనాలు హల్ధార్ గ్రంథావళి-2 పేరుతో సంబాల్‌పూర్ యూనివర్శిటీలో పాఠ్యాంశాలుగా రానున్నాయి.

గొప్ప కవులుగా గుర్తింపు తెచ్చుకున్న ఎంతోమంది రచనా శైలికి భిన్నంగా ఉంటుంది ఇతనిశైలి. ప్రజావేదికలపై సొంత సాహిత్యంలో ఇతను పాడే పద్యాలు, పాటలు వేల సంఖ్యలో ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. వందలాది యువ కవులు ఇప్పుడితని శైలినే అనుకరిస్తున్నారు.

ఒడిషాలోని బర్‌గార్ జిల్లాలోని ఘీస్ గ్రామంలో 1950 మార్చి 31న ఓ పేద కుటుంబంలో జన్మించాడు హల్ధార్. పదో ఏట తండ్రి మరణించాడు. అప్పటికి మూడో తరగతి చదువుతున్న హల్ధార్ కుటుంబ పోషణ కోసం మూడో తరగతిలోనే చదువు మానుకుని గ్రామంలోని ఒక చిన్న స్వీట్‌షాపులో పాత్రలు శుభ్రంచేసే పనిలో చేరాడు. తర్వాత ఘీస్ హైస్కూల్‌ల్లోని హాస్టల్ మెస్‌లో వంటవాడిగా చేరాడు. పదహారేళ్ల పాటు ఈ వృత్తిలోనే కొనసాగాడు హల్ధార్. తర్వాత మాలతితో అతని వివాహం జరిగింది. అప్పటికి తన గ్రామంలో ఎన్నో స్కూళ్లు రావడంతో బ్యాంకులో వెయ్యిరూపాయలు ఋణం తీసుకుని పుస్తకాలు, పెన్నులు, తినుబండారాలమ్మే ఒక చిన్న దుకాణాన్ని ప్రారంభించాడు. అప్పట్లో విద్యార్థులు ఇంకు పెన్నుల్ని వాడేవారు. పది పైసలకి వాళ్లకి ఇంకు అమ్మేవాడు హల్ధార్. విద్యార్థుల కలాల్లో ఇంకు నింపిన ఆ ప్రదేశమే పునరుద్ధరింపబడి ఇప్పుడు ఎంతో మంది కళాభిమానులకు,సాహిత్య పరిశోధకులకు వేదికగా మారింది. విద్యార్థులకు ఇంకు అమ్మే రోజుల్లో అతనికి పద్యాలు రాయడంపై మక్కువ ఏర్పడింది. సాహిత్యంపై తనకున్న అభిరుచితో 1990లో తను రాసిన తొలి పద్యాల సంకలనం ధోడో బర్‌గాచ్ (పాత మర్రి చెట్టు). ఈ సంకలనంలో నాలుగు పద్యాలను స్థానిక మ్యాగజైన్‌కి పంపాడు హల్ధార్. వాటన్నిటినీ ఆ పత్రికలో ప్రచురించటంతో తనకి మరింత ప్రేరణ లభించింది. అప్పటి నుండి తను రాసిన పద్యాలను దగ్గరలో ఉండే గ్రామాల్లో ప్రజలకి వినిపించడం మొదలుపెట్టాడు. వాళ్ల నుండి వచ్చిన స్పందనే తనను ప్రజాకవిగా మార్చిందంటాడు హల్ధార్. పీడిత జనులపై జరిగే దురాక్రమాలు. సామాజిక సంస్కరణల ద్వారానే సమాజంలోని అన్ని వర్గాల వారికీ సమానగౌరవం అందాలనే అంశాలు తన రచనల్లో తేటతెల్లమౌతాయి. వీటితోపాటు, పురాణాలు, మతం, సమాజం, ప్రకృతికి సంబంధించిన వివిధ అంశాలు ఇతని పద్యాల్లో కనిపిస్తాయి. తొలి రోజుల్లో మానవ సంబంధాలు ఎలా చిత్రించబడ్డాయో చరిత్ర అధారంగా తన పద్యాల్లో చక్కగా పొందుపరిచాడు హల్ధార్ నాగ్. పురాణాల్లో స్త్రీలకు సంబంధించిన అనేక అంశాలు తన రచనల్లో ప్రతిబింబించడంతో గ్రామీణ ప్రజలు హల్ధార్‌ని తమ సొంత కవిగా భావిస్తారు. గ్రామీణ ప్రజల్ని చైతన్య పరిచే హల్ధార్ పాటలు ఇప్పుడు ఒడిషా గ్రామాల్లో దాదాపుగా రోజూ ఏదో ఒక వేదికపై వినిపిస్తూనే ఉంటాయి. సమాజ మార్పు కోసం తను చేస్తున్న కృషికి సంబాల్‌పూర్ విశ్వవిద్యాలయం గౌరవనీయమైన బ్రహ్మపుత్ర అవార్డుతో సత్కరించింది. భాషాభివృద్ధికి తను చేసిన కృషికిగాను 2014లో ఒడిషా సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నాడు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే లక్షణం హల్ధార్‌ది. అందుకే ఎన్ని గౌరవ సన్మానాలు అందుకున్నా తన ఆహార్యం మాత్రం తన సహజత్వాన్ని ప్రతిబించేలా ఉంటుంది. పంచకట్టులో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఓ

మూడవ తరగతిలోనే చదువు మానుకున్న ఓ వ్యక్తి సొంత సృజనతో రాసిన పద్యాలు ఎంతో మంది పండితులకు, పరిశోధకులకు ఆధారమవుతున్నాయి. సామాన్య ప్రజలకు కూడా తన రచనలు చేరువ వడంతో ఎంతోమంది రచయితలు ఇప్పుడు హల్ధార్ నాగ్‌ను అనుకరిస్తున్నారు.

విషయాలను అన ఆలోచనలతో జోడించి పద్యాల రూపంలో పొందుపరిచాడు.

ఒడిషాలోని దాదాపు 10 జిల్లాల ప్రజలు ఉపయోగించే సంభాల్‌పురి కోష్లి భాషలో ఇతని రచనలు ఉండటంతో ఎంతో మంది గ్రామీణులకు తన రచనలతోనే చేరువయ్యాడు హల్ధార్. సరళమైన పదాలతో ఉండే ఇతని శైలి నిరక్షరాస్యులైన కవిత్వ ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంది. దోపిడీ, అణచివేత, వివక్షలు ప్రధాన అంశాలుగా వేలాది పద్యాలు రచించారు హల్ధార్. సామాజిక అసమానతలను నిగ్గదీసే ఎన్నో సామాన్య గ్రామీణ జీవనశైలిలో ఒదిగిపోయాడు హల్ధార్. ప్రతిరోజూ ఎన్నో యూనివర్సిటీల నుండి ఆహ్వానాలు, ప్రజావేదికలపై పద్యాలు వినిపించేందుకు వందల మైళ్ల ప్రయాణాలు. మూడవ తరగతిలోనే చదువు మానుకున్న ఓ వ్యక్తి సొంత సృజనతో రాసిన పద్యాలు ఎంతో మంది పండితులకు, పరిశోధకులకు ఆధారమవుతున్నాయి. సామాన్య ప్రజలకు కూడా తన రచనలు చేరువవడంతో ఎంతోమంది రచయితలు ఇప్పుడు హల్ధార్ నాగ్‌ను అనుకరిస్తున్నారు. ✦

గల్పిక



'మేం... డై'

ఆకలి అరుపులు పెట్టేట్టు ఉంది. కూలికై ప్రాంతాలు దాటి ప్రయాణం సాగింది. సుదూర తీరాల దాకా ఈ ప్రయాణం నడుస్తూనే ఉంది. అయినా ఆకలి తీరే మార్గం అగమ్య గోచరమే. కూలి నాలితో కడుపు బాధలకు ఫుల్‌స్టాప్ పెట్టాలనుకున్నాం. కానీ కొన్ని రోజుల్లో ఈ కూలి పనులు లేక మా కూలికి ఫుల్‌స్టాప్‌లు పడ్డాయి. అట్లాంటి సందర్భంలో ఆకలి మంటలు చల్లార్చుకునే నెపంతో ఏ పనికైనా సై అన్నాం. కార్మిక లోకపు సైరన్ మోగిస్తూ ఈ దుంగల దొంగతనపు కూలి పని చేపట్టాం.

ప్రశాంతమయిన హరిత వనాల్లో, ప్రకృతి ఒడిలోని ఎర్రచందనం దుంగలతోనే మా బతుకు ఆకలి మంట తీరేట్టుగా కూలికి కుదిరాం. రోజూలాగే తెల్లారింది ఉషస్సుల ఉదయ కిరణాలు మా తనువులను తాకాయి. సమయం కొంచెం గడిచింది. కిరణాల వేడి పెరిగి మా శరీరాలు ఆ వేడికి అట్లానే పుడమి పాన్పుపై నిదురిస్తున్నట్లుగా ఉన్నాయి. ఎదో ఆలాపనలోంచి బయటకు వచ్చి తేరుకొని వేడికి దూరం జరగమని చెప్పే ప్రయత్నం మా శరీరాలతో చేశాం. ఎంత ప్రయత్నించినా శరీరాలు కదలటం లేదు. అప్పుడు అర్థమయింది మా దేహాల నుంచి ఆత్మలు వేరు పడ్డాయని "మేం...డై" అని.

కొంత సేపటికి నిర్జీవమైన మా దేహాల చుట్టూ క్లిక్కుమంటున్న కెమెరా శబ్దాలు, పోలీసు బూట్ల చప్పుళ్లు వినిపించాయి. దాంతో ఒక్కసారిగా గుండె జారినంత పనైంది. వారు చేసిన "ఎన్‌కౌంటర్" మా ముందు ఎన్నో అమాయకపు ఆలోచనలను రేకెత్తించింది. మమ్మల్ని మేము ప్రశ్నించుకుంటూ ఉండిపోయాం.

ఈ పుడమిపై పురుడు పోసుకున్న నాటి నుంచి నేటి వరకు మాకు వయస్సుతో సంబంధం లేకుండా ఇంకెవ్వరితో సాపత్యం లేకుండా అవసరాల ఆర్థిక ఇబ్బందులు ఆకలిని మాత్రమే పరిచయం చేశాయి. ఏ పూటకాపూట తెచ్చుకు తినే సాంప్రదాయాన్నే కొనసాగించాల్సి వచ్చింది. అంతేగానీ... ఇది బాల్యం... ఆటపాటలతో గడపాలి. చదువు కోవాలి. ఇది యవ్వనం... ఏదైనా వృత్తిలో నైపుణ్యం సంపాదించి దానిలో స్థిరపడాలి. ఇది మధ్య వయస్సు... భార్యాపిల్లలను చక్కగా చూసుకోవాలి. వారి ఆర్థిక అవసరాలను తీరుస్తూ పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించాలి. ఇట్లాంటివి ఏమీ తెలియకుండానే... ఎప్పటికప్పుడు ఏదో ఒక పని చేసుకుంటూ... ఆ పూట ఆకలిని తీర్చుకుంటూ కాలం గడిచింది. మా జీవితాలలో పరుగులు ఎన్నో ఇబ్బందుల ఇరుకు దారులతో ప్రయాణం సాగుతూ ఇక్కడ ఇలా విగత జీవుల్లా పడున్నాం. కటిక పేదలుగా పుట్టిన మేం ఇలా అర్థాంతరంగా తనువులు చాలించాల్సిందేనా? మనల్ని ఈ పనులకు పురమాయించిన వారు మాత్రం చక్కగా సమాజంలో పెద్దలుగా చలామణి అవుతున్నారే అంటూ ఏవో అసందర్భోచిత ఆలోచనలు ముందుకు వచ్చాయి. నిజమే కదా అంటూ మమ్మల్ని గిల్లాయి. నూటికి నూటయాభై శాతం నిజమనే అనిపించింది. ఇప్పటి వరకు అజ్ఞానంగా ఆకలికి సంబంధించిన ఆలోచనలు మాత్రమే వచ్చే మాకు తార్కిక విజ్ఞాన ఆలోచనలు రావడం మొదలు పెట్టాయి.

ఎవరయితే ఇది దొంగతనం, సమాజ విరుద్ధం అంటూ వాపోతున్నారో... వాళ్ళలో కొంత మంది మమ్మల్ని ఈ పనికి పూరమాయించిన వారు ఉన్నారు. ఇది భలే విచిత్రంగా ఉంది. ఈ మర్మం అప్పుడు మాకు అర్థం కాలేదు. బహుశా మేం చదువు సంధ్యలు లేని వారిమి అవ్వటం వల్లనేమో. వారి నిగూఢపు ఆలోచనలను అర్థం చేసుకోలేకపోయాం.

ఎందుకో ఆ క్షణంలో... జీవిత గమనంలోని బాల్యం వైపు ఆలోచనలు మళ్ళాయి. చిన్నతనంలో విద్య ఆవశ్యకతను చెప్పేవారు లేక, మాలో కొందరం విద్యకు దూరమయ్యాం. ఇంకొందరం చదువుకోవడానికి స్కూలుకి వెళుతూ ఆకలి అవసరాలకై బడికి బై చెప్పాం. మీకు చదువెందుకు? కూలికి పోతే రెండు రూపాయలు వస్తే వాటితో జీవితం గడుస్తుందంటూ ఎవరో ఇచ్చిన ఉచిత సలహాలను పాటించి అక్షరాలను అందుకోలేకపోయాం. దానివల్ల బతుకును అర్థం చేసుకోలేని.. ఆర్థిక అవసరాలను అమర్చుకోలేని.. ఇబ్బందుల ఇరుకు దారులను సరళం చేసుకోలేని అజ్ఞానం చేరువయ్యింది తప్ప. వీటిని సరిచేసుకోగలిగే జ్ఞానపు విద్యను చేరుకోలేక పోయాం. ఇది అర్థం చేసుకునే సరికి మేం...చనిపోయాం.

మా తర్వాతి తరాల వారికయినా ఈ విద్య విలువలు తెలియాలని... భవిత అంధకార బంధనాలుగా మారకూడదని... భవిష్యత్తు అర్థాంతరంగా ముగియకూడదని మా కోరిక. ముందు తరాలు విజ్ఞాన కుసుమాలై అజ్ఞానపు దారులను మూసేయాలని కాంక్షిస్తూ ... విద్య యొక్క ఆవశ్యకతను గుర్తెరిగి నడుస్తారని ఆశీర్వదిస్తూ... చదువుకొని కుతంత్రాలతో కూడిన మర్మపు మెలికలను కనిపెట్టి జీవిస్తారని దీవిస్తూ....

బై....బై

- మాతంగి దిలీప్ కుమార్
9848134139

మొగుని పొటుకులు

కథ



- ఎండపల్లి భారతి

చేనుకాడ కానగమాను నీడలో తుండు పరిచి, ఒకదాన్నే పణుకొంటి. ఒళ్లు తెలియనంత నిదర పట్టేసింది. ఎంతసేపు నిదరపోతినో తెలీదు. ఎర్రచీమ ఒకటి నా కాలిని కరిసింది. 'అబ్బా' అంటా కాలిని గీకతా కండ్లు తెరిస్తి. నా తలకాడ నల్లటి నీడ కదిలింది. బిత్తరతో గుండికాయి నీళ్లయిపోయి గబక్కన లేసి కుచ్చుంటి. ముక్కూకళ్లూ ఎగచూస్తే మా సాలత్తగిని. అప్పటికి, ఎగిసిన నా గుండెలు సల్లంగా నిమ్మదించినాయి.

“ఏమే అత్తా, నన్ను లేపకుండా మాట్లాడకుండా నా తలకాడ కుచ్చోనుండావే. బయపడి సస్తికాదే అమ్మా” అంటి.

మా సాలత్త నోరిప్పి “నిదరపోతా ఉంటివి. యాల లేపల్లలే అని లేపలేదు. సరేగిని, యాలబిడ్డా ఒకదానివే ఈ పొలంమింద పడి నిదరపోతా ఉండావు. ఈడ తావలు అంతమంచివి కావే” అనింది.

“ఏమీ లేదత్తా, నిన్నంతా పండగ కదా, ఇంట్లో పనులు చేసి చేసి సాలయిపోతి. ఇంటికాడ ఉంటే ఎవురో ఒగరు లేపతానే ఉంటారు. దానికనే ఈడ పనుకుంటి గిని. అదిసరే, నువ్వేమి ఇట్లొచ్చిండావు, ఏమి పనిమింద వస్తివత్తా” అంటి. అత్త ఏమీ మాట్లాడలేదు నేను మా అత్తనే చూస్తా కుచ్చుంటి.

నాకు బుద్ది తెలిసినప్పటినింటీ చూస్తా ఉండాను సాలత్తను. ముక్కులకు ముక్కుపుల్లలు, చెవలకు కమ్మలు, మెడలో టీకాతో కళకళమంటా ఉంటాది. ఈ పొద్దు చెవల్లో కమ్మలూ లేవు, మెడలో టీకా లేదు. మొకము మాడిపోయి ఉండాది. 'మా అత్త యాల ఇట్లుండాదే' అనుకుంటా ఉండంగానే,

“ఎవురమ్మా ఆడ పొయ్యేది. ఊరు ఉగము అంతా అట్ల పోతావుండారు?” అని అడిగింది సాలత్త. నేను తిరిగి చూస్తి. మేముండే తావకు నూరుబారల దూరాన్నే ఉండాది బాట. బాట మింద గుంపుగా పోతా కనపడినారు ఊరోళ్లు.

“వాళ్లా, మండలం కాడ ఉండే రచ్చబండ తావకి అయింటాది. పించినీలకీ బియ్యంకార్డులకీ ఇండ్లకీ కాయితం రాసిస్తే అయి లేనోళ్లకి ఇస్తారంట. నిన్న పల్లెలో సాటింపు యేస్తిరే యిన్లేదా” అని చెప్పితి.

“యింటిని యింటిని. నాబట్ట గవురుమెంటు, ఆ పించినీని ఆ ముండనాకొడుక్కి ఈకుండా, నాకన్నా ఇచ్చుండకూడదా” అని అంగలార్సింది అత్త.

“వాడెవడే అత్తా” అని అడిగితే, “వాడే మీ మామ” అనింది.

“ఇప్పుడు ఏమయిందత్తా. మీరిద్దరే కదా ఉండేది. పించినీ ఎవురు పేర్లో వస్తే ఏమి?” అంటి.

“నీకు తెలీదులే పాపా. ఆనా బట్టని ఏమిటితో కొట్టినా పాపం రాదు పో” అంటా కండ్లనిండా నీళ్లు పెట్టుకునింది సాలత్త.

మా సాలత్త మొగుని పేరు మొగిలిమామ. అరవై ఏండ్లు అయ్యింటాయి. ఇబ్బుడు కూడా సన్నంగా సురుసురుగ్గా ఉంటాడు. ఇరవై గొర్లుంటే వాటిని మేపతా ఉంటాడు. వీళ్లకు ఇద్దరు కొడుకులూ ఒక కూతురు. ముగురికీ పెండ్లిళ్లు అయి వారగా కాపరాలు పెట్టుకోనుండారు. వాళ్లకు బిడ్డలు కూడా ఉండారు. సీలత్తా మొగిలిమామా ఇద్దరూ వేరేగా ఉండారు. మా చేను పక్కనే సాలత్తోళ్లకి ఇరవై కుంటలు ఏటి పొలం ఉండాది. సాలత్తకి ఒక ఆవు కూడా ఉండాది. ఆ ఇరవై కుంటల్లోనే అన్ని రాగులు పండిచ్చుకుని, మామ గొర్లనూ అత్త ఆవునూ మేపుకుంటా బతకతా ఉండారు. ఇది ఊర్లో అందరికీ తెలిసిన కతే. ఈ పొద్దు ఏమి జరిగిందో ఇట్ల కండ్లనీళ్లు పెట్టుకుంటా ఉండాది.

“ఏమత్తా ఏడస్తా ఉండావు, ఏమి జరిగిందో చెప్పత్తా” అని అడగతా ఉంటే నా కండ్లల్లో గుడకా నీళ్లు తిరిగినాయి.

“చెప్పతాను, నువ్వు ఏడ్సద్దు పాపా” అని పైటకొంగుతో కండ్లు తుడుసుకుని నోరిప్పింది అత్త.

“అయ్యో పో బారతమ్మా, నా అగసాట్లు ఏమని చెప్పేది. నామెళ్లో తాళిబొట్టు పడినబ్బుటినింటీ ఇదే పోరు. ఇరుగింటికి పోకూడదు, పొరుగుంటికి పోకూడదు. 'ఎవుని దగ్గిరికి పోతివే, నీకు మిండగాళ్లు ఉండారా' అని పొడస్తాడు. మీరే చూస్తా ఉంటారే, ఈ చేను తావ తప్పనిచ్చి ఇంకేడైనా కనపడతానా. ఎవుడు వస్తా ఉండాడే నా కోసం. ఈ వయిసులో కూడా మొగునితో పోరు పడాలంటే అయితుందా పాపా”.

అదేమో నిజమే. ఇన్నేండ్లు వచ్చినా ఇబ్బుటికీ ఆయమ్మ ఇరుగిండ్లకూ పొరుగిండ్లకూ పొయ్యి అరుట్లు కొట్టేది లేదు. ఆయమ్మేమో ఆయమ్మ పనేమో అంతే. సాలత్త గురించి ఊర్లో ఎవురూ చిన్న చెడ్డమాటగుడకా చెప్పరు. అన్నెంపున్నెం తెలియనది అంటారు. యెర్రిసాలమ్మ అంటారు. ఇట్లాంటి దానికి అట్లాంటి మొగుడొచ్చినాడు.

మొగిలిమామకి వయసులో ఉన్నెబ్బుటినింటీ లంజలకాముడని పేరు. జీతానికి ఉండే పనోళ్ల ఇండ్లకాడ, వాళ్ల ఆడోళ్లతో సమ్మందం పెట్టుకుని, ఇల్లూ వాకిలీ అనుకోకుండా రెయ్యింపొగులూ ఆ ఇండ్లకాడనే ఉండేవాడు. ఇది అందరికీ తెలుసు.

“అత్తా, నీకు ఇదంతా కొత్తా. ఈ వయసులో కొట్లాటలు ఏంటికి. నువ్వే సరుసుకోని పో అత్తా” అంటి.

“అయ్యో బారతమ్మా, నా పెండ్లయిన లాగాది నన్ను పెండ్లామా అన్నోడు కాదు. ఏమన్నా మంచీచెడ్డా అడిగితే పట్టుకుని కొట్టేది. అన్నీ ఓర్సుకోని కాపరం చేస్తా ఉండా. ఇంగొగబోటి ఆడదయింటే నీ మొగినితనానికి నాసాడు అని ఎబ్బుడో పొయ్యేసింటింది. నాకు యెనకాముందూ

ఎవురూ లేరు. ఏడకన్నా పొయి తలదాసుకునే దిక్కులేక, ఈ పంచే గతని వీనిదగ్గిర పడిండాను పాపా. నా రాతే సర్లేదు. నేను చేట్లో పన్నెబుడే ఆ దేవుడు నారాతని సరిగ్గా రాసిండ్లేదు. ఏంది పాపా, ఉప్పురాయి అనడు, మెరక్కాయి అనడు, తలకి సమురు అనడు, మానంమిందకి కోక అనడు, సంకమిందకి రైక అనడు, ఇంగ ఏమిటికే ఈ మొగుడు. వానికి మటుకు నోటి నిండుకీ వక్కాకు ఉండల్ల. పొద్దుగుంకే కుందికి సారాయి కావల్ల. సారాయి తాగి వచ్చేకుందికి అరువూగా శారూ సంగటీ ఉండల్ల. ఎట్ల నేను సంసారం చేసేది? ఈ పొద్దుటికి ఆరునెల్లు అయింది. ఇంట్లోకి సంతసరుకులు తెచ్చి. బీము ఒగటి తెచ్చేస్తాగు, ఇంగేమీ తేడు. నిన్న రావుటేళ కూరకు ఏమీ లేదని సంగటి చేసి, గొజ్జు పిసికి పెడితిని. గొజ్జు పిసికితినని గిన్లోని సంగటి ముద్దను ఎత్తి నా మొగానికి యిసిరేసి, నన్ను కొట్టినాడు. ఇంట్లో ఏమీ లేవన్నదానికి నీ మిండగాళ్లను అడిగి తేబో అన్నాడు. ఎన్నాళ్లని ఓర్సుకునేది. మీ అమ్మగారింటినింటి ఏమి తెస్తివే అంటాడు. పాపా, నీకు చెప్పని మాటేమి, వాడు తీసిచ్చిన సొత్తుల్ని వానికే ఇచ్చేస్తిని. కన్నబిడ్డలు కూడా 'ఏమి నాయినా మాయమ్మని ఇట్ల పెరక్క తింటుండావు' అని అడగరు. గొర్లను మేపి అమ్మి పెట్టుకునుండే దుడ్లు పద్దైదు ఇరవై వేలు ఉండాది కదా వాళ్లబ్బ దగ్గిర. దానికని అబ్బమాటే మాట్లాడతారు. నా దగ్గిర ఏముండాది. కూలికి పోదామంటే కండ్లు కనపడవు. నా ఇక్కట్లను ఎవురు పట్టించుకునేది.

ఈ బిడ్డల్ని అస్తుండి పస్తుండి, బావుల్లో మన్నుమోసి, కడుపులో పెట్టుకుని సాకితి. ఇబ్బుడు అబ్బను పల్లెత్తు మాట అనాలంటే నోరురాదు వాళ్లకు. ఈ వయసులో గుడకా దెబ్బలు తినాలంటే అయితిందా. ఈ బతుకు బతికేకంటే సచ్చేది మేలుపో పాపా" గుక్కిళ్లు మింగతా చెప్పింది సాలత్త.

"ఇంతకాలం కాపరాన్ని మోస్తివి. పొద్దు తిరిగింది. ఇప్పుడు పొయి సావాల అంటుండావే. అట్లంతా అనుకోవద్దత్తా" అంటి.

"లేదు పాపా. ఇబ్బుడు ఈడికి వచ్చింది గుడకా, ఎవురన్నా సేద్యాలకు మందుకొట్టి ఆ డబ్బాల్ని ఏడన్నా పారేసింటే వాటిని తాగి సచ్చిపోవల్లని వస్తిని. ఈ బతుకే వద్దు. నా తలకాయి యెర్రియిక్కలం పట్టిపొయింది. గొర్లను మేపుకుని వచ్చి, దొడ్లో తోలేసి, అదే దోవన సారాయంగడికి పోతాడు. దేవుని పూజన్నా తప్పుతాడేమో కానీ సారాయంగడి పూజ మటుకు తప్పడు. ఆడనే అరువులు చేసుకోని ఉండిపోయి రెయ్యి పదిగంటలకు పైన ఇంటికొస్తాడు. అబ్బుటిదాంకా ఒగదాన్నే వాకిట్లో కుచ్చుని దోవను సూసుకుంటా ఉండల్ల. సంగటి పెడితే తినేసి పొయి పనుకుంటాడు. 'తింటివా లేదా' అని ఒకనాడూ అడిగింది లేదు. ఎబ్బుడన్నా మనమళ్లతో మాట్లాడేకి కొడుకులింటికి పోతే, కోడాళ్లు నన్నేమీ అన్లేక బిడ్డల్ని పట్టుకోని కొడతారు. నేను పొయ్యి బిడ్డల్ని కొట్టిచ్చేది యాల అని నేను వాళ్ల ఇండ్లతట్టుకు పొయ్యేది లేదు. మాను పోటుకులకన్నా తట్టుకోవచ్చు కానీ మొగుని పోటుకులకు తట్టుకోలేము పాపా" అనింది అత్త.

"కాదత్తా, నువ్వు సచ్చేదానికి చూపించే తెంపును, వాళ్లను ఎదిరించి మాట్లాడేదానికి చూపిస్తే, వాళ్లు నిన్ను ఇన్ని ఇక్కట్లు పెడతారా" అంటి.

"నోరు చేసుకుంటే ఊర్లో బగిసనం కదా పాపా, నలుగురూ నన్నే అనరా" అనిందత్త.

"ఎవురికో బయపడి నీ బతుకును బుగ్గిచేసుకుంటావా అత్తా. ఒకపని చెయ్యి, వాడు తాగి ఇంటికొచ్చినబ్బుడు. తలుపు మూసి పరకతో కొట్టి చెప్పు. దీనిని పొయ్యి ఎవురుతోనూ చెప్పుకోలేడు కదా. నువ్వు బయపడద్దత్తా. కాటికి పొయ్యేటప్పుడు గుడకా బయపడతుంటే ఎట్ల" అని సాలత్తకు ధైర్నం చెప్పి ఓదార్చి పంపిస్తి.

మొగుని పోటుకుల రామాయణం లేని కొంప ఏడుండాది ఈ లోకాన. చూడల్ల ఏమి జరుగుతుందో, మా సాలత్త బతుకు ఎట్ల సాగి ఎట్ల ముగుస్తుందో.

✦

స్వయం కృషి

- సోమిశెట్టి స్వర్ణలత
9958960068

పచ్చని పొదరిళ్ళతో నిండు ముత్తైదువులా కనిపించే ఆ ఊరు నర్సంపేట. మలయపవనాలు ఒక్కసారి వీస్తే చాలు..రోజంతా తనువుని అంటిపెట్టుకుని ఉంటాయి. ఆ ఊరిలో ఇద్దరు యువకులు మల్లిక్ మరియు రాజారాం. పొరుగునే ఉన్న ఏలూరులో బి.టెక్. ఫైనల్ ఇయర్ చదువుతున్నారు.ఇంకో రెండు నెలల్లో చదువు పూర్తవుతుంది.

" బి.టెక్ రిజల్ట్స్ వచ్చాక ఏం చేద్దామనుకుంటున్నావ్. నీ భవిష్యత్ ప్రణాళికలు ఏంటో చెప్పరా" మల్లిక్‌ని ప్రశ్నించాడు రాజారాం. ఏముంది మన ఊరిలోనే ఏదో ఒక పని చేసుకుంటూ ఇక్కడే అమ్మానాన్నని చూసుకుంటాను. చెప్పాడు మల్లిక్.

మరి నువ్వేం చేస్తావ్. మల్లిక్ రాజారాంని అడిగాడు. నేను నీలా ఇక్కడే ఉండిపోను ఇంత చదువుకుని ఈ పల్లెటూర్లో ఎవరుంటారు. "నావల్ల కాదు బాబూ. హైదరాబాద్ వెళ్ళి ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటాను. అక్కడే సెటిల్ అవుతాను". చెప్పాడు రాజారాం. ఉత్సాహంగా కాసేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నారు.

"సరే నీ ఇష్టం. ఎవరి అభిప్రాయాలు వాళ్ళవి. బైరా రేపు కలుద్దాం" అని ఇంటికి వెళ్ళాడు. రిజల్ట్స్ వచ్చాయి. రాజారాం హైదరాబాద్ వెళ్ళాడు. ఆఫీసుల చుట్టూ అరికాళ్ళు అరిగేలా తిరిగాడు. ఎక్కడికెళ్ళినా నో వేకెన్సీ బోర్డు పలుకరిస్తోంది. విక్రమార్కుని తమ్ముడిలా పట్టుదలతో ఎట్టకేలకు ఓ ఉద్యోగం సంపాదించాడు. జీతం పదివేలు. లక్షలు ఖర్చుపెట్టి ఏం ప్రయోజనం. చదువుకునేటప్పుడు

నాకేం తక్కువ ఇంజనీరింగ్ చేస్తే చాలు ఉద్యోగం ఒడిలో వచ్చి వాలుతుంది అనుకున్నాను. కానీ వాస్తవం చేదుగా ఉండటంతో జీర్ణం చేసుకోవడానికి కొంచెం టైమ్ పట్టింది అనుకున్నాడు. అయినా కోరి ఎంచుకున్న జీవితం కదా రాజీపడి పోయాడు. అలా ఓ మూడు నెలలు గడిచిపోయింది. ఒకరోజు మల్లిక్, రాజారాంకి ఫోన్ చేశాడు. "బాగున్నావారా! నువ్వెళ్ళి చాలారోజులు అయింది. అయినా నీకు ఎవరూ గుర్తుకు రావడం లేదా.... ఇక్కడ మీ అమ్మానాన్నలు నీ కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. నేను చెప్పింది కాస్త ఆలోచించు అన్నాడు".

" మొన్నే కదరా వచ్చింది... అప్పుడే ఏం మునిగిపోయిందని ఇలా నిష్ఠురంగా మాట్లాడుతున్నావు అమ్మా వాళ్ళని ఇక్కడికి రమ్మంటే రారు బతికినంత కాలం సొంతూరులోనే ఉండాలని పట్టుబడతారు. వాళ్లకి నువ్వన్నా సర్దిచెప్పు కాస్త.ఈ మాట సాయం చేసి పుణ్యం కట్టుకో" అన్నాడు రాజారాం.

"సరే నాకు వీలైనంత మేరకు ప్రయత్నం చేస్తాను. వాళ్ళు నీ దగ్గరికి వస్తానంటే అంతకన్నా సంతోషం ఏముంది చెప్పు ఉంటాను బై" అని ఫోన్ పెట్టేసాడు మల్లిక్.

రోజులు గడిచిపోతున్నాయి. ఈ రెండేళ్ళలో స్నేహితులిద్దరూ ఓ ఇంటి వారయ్యారు. అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనా రాజారాం సిటీలో స్థిరపడ్డాడు. అతని తల్లిదండ్రులు సొంత

ఊర్లోనే ఉండిపోయారు.

పెళ్లవడంతో ఖర్చులు బాగా పెరిగాయి. రాజారాం భార్య సాధారణ గృహిణి. వచ్చే పదివేల జీతాన్ని పొదుపుగా ఖర్చు చేస్తోంది. అన్నీ పోనూ వందో రెండొందలో మిగిలేది. వెనకేయడానికి అవకాశమెక్కడ! గాను గెద్దు బండిలా సాగే జీవితాన్ని చూస్తుంటే రాజారాం కి ఏం చేయాలో తోచడం లేదు. ఇపుడంటే ఇద్దరు ...రేపు ముగ్గురైతే ఏం చేయాలి. పిల్లల చదువులకే లక్షలు ఖర్చు పెట్టాలి. తలచుకుంటేనే కళ్లలో నిరాశా మేఘాలు తొంగిచూస్తున్నాయి. చాలా రోజుల తర్వాత మల్లిక్ రాజారాంకి ఫోన్ చేశాడు. "రాజు ! వచ్చే వారం మన చిన్న నాటి స్నేహితులం అందరం కలుస్తున్నాం. పూర్వ విద్యార్థుల సమ్మేళనం పెట్టారు మన స్కూల్లో. నువ్వు తప్పక రావాలి. ఈ సారి మాత్రం ఏ కారణం చెప్పకు. నీ కోసం అందరం ఎదురు చూస్తూ ఉంటాం. బైబై మరి అని ఫోన్ పెట్టేసాడు మల్లిక్".

రాజారాం ఆలోచనలో పడిపోయాడు. ఒక్కసారి వెళ్తే ఫ్రెండ్స్ అందరూ కలుస్తారు కష్టసుఖాలను పంచుకోవచ్చు. సిటీ లైఫ్‌లో పోగొట్టుకున్న ఆనందాన్ని రుచి చూడవచ్చు అనుకుని మనసులోనే ఒక నిర్ణయానికి వచ్చాడు!

సొంతూరు కన్న తల్లి లాంటిది అంటే అప్పుడు అర్థం కాలేదు. ఇపుడిప్పుడే అవగాహనకి వస్తోంది. అప్రయత్నంగా ఓ కన్నీటి చుక్క జారింది రాజారాం కనుకొలకులలో నుండి నర్సంపేట బస్ దిగుతూనే ఎదురుగా టీ కొట్లో మల్లిక్ కనిపించాడు. మల్లిక్ రాజారాంని చూడటంతోనే "హాయ్ రాజు! నీ కోసమే ఎదురు చూస్తున్నాను. అమ్మ వాళ్ళు నువ్వొస్తున్నావని చెప్పారు... నడుచుకుంటూ ఇద్దరు కలిసి రాజారాం ఇంటికి వెళ్ళారు. కాసేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. మల్లిక్ తన ఇంటికి వెళ్ళబోతూ "అన్నట్లు చెప్పడం మరిచాను. రేపు సాయంత్రం 5 గంటలకు సరస్వతి శిశుమందిర్‌లో చిన్ననాటి స్నేహితులందరూ వస్తున్నారు. ముందే చెప్పా కదా ! నువ్వు ఒక అరగంట ముందే రావాలి. ఏర్పాట్లు చూసుకోవాలి అందుకని" అని వెళ్ళిపోయాడు.

మర్నాడు సాయంత్రం 5 గంటలకి అనుకున్న విధంగా స్కూల్‌లో అందరు మిత్రులు కలుసుకున్నారు. సరదా కబుర్లు అయ్యాక మల్లిక్ స్టేజ్ ఎక్కి "ఫ్రెండ్స్ మీ అందరికీ ఒక విషయం చెప్పదలిచాను. నా సలహా నచ్చితే ఎవరైనా ముందుకు రావచ్చు. కలిసికట్టుగా ఉంటే కాదేది అసాధ్యం అన్నారు పెద్దలు. మిత్రులందరూ త్వరగా చెప్పు అన్నట్టుగా చూశారు. "ఫ్రెండ్స్ మనది చిన్న ఊరే కావచ్చు. అందరం ఇక్కడ చదువుకున్న వాళ్ళమే. మన ఊరి అభివృద్ధి



మనతోనే ఎందుకు మొదలు పెట్టకూడదు? అందుకని ఒక ఉపాయం చెప్తాను. ఊర్లో కావలసిన వనరులు సమృద్ధిగా ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోకుండా ఆధునికత మోజులో పడి కన్న ఊరిని వదిలిపెట్టి సవితి ప్రేమ చూపించే నగరానికి పరుగులు పెడుతున్నారు. "కాస్త ఊపిరి తీసుకుని మళ్ళీ మాట్లాడటం మొదలుపెట్టాడు మల్లిక్. ఇంతలోనే అడ్డు తగిలాడు రాజారాం. "ఈ ఊర్లో ఏముందని బాగు చేయడానికి తినీతినక పస్తులుండే వారే ఎక్కువ? ఏం చేస్తాం ఇక్కడ అని ప్రశ్నించాడు."

"అదే మరి !ఉదాహరణకు మన పొలాల్లో విరివిగా పెరిగే మోదుగ చెట్లు, అలాగే అరటి చెట్లు ఉన్నాయి. వాటి ఆకులతో విస్తర్లు కుట్టించవచ్చు. కొన్ని వాటికి సంబంధించిన మిషిన్స్‌తో ఆకుల్ని అందంగా ప్లాస్టిక్ కవర్తో సీల్ చేయవచ్చు. చిరిగిపోకుండా నాణ్యంగా ఉంటాయి." వాటిని ఆర్డర్స్ వస్తే సిటీకి పంపొచ్చు. ఇక మార్కెటింగ్ విషయం ఆలోచిస్తే... ఈ రోజుల్లో అంతర్జాల సౌకర్యాలు కూడా తోడున్నాయి. ఉదాహరణకు ముఖపుస్తకంలో కూడా మనం అడ్వర్టైజ్ చేయవచ్చు. ఈ రోజుల్లో మారుమూల ప్రాంతంలో కూడా ఇంటర్నెట్ వాడుతున్నారు. అలాగే టీవీ చానెల్స్‌లో ప్రకటనలు ఇస్తూ ప్రచారం చేసుకుంటే త్వరలోనే పురోభివృద్ధి సాధించవచ్చు" ఆత్మవిశ్వాసం తొణికిసలాడే కళ్ళతో సమాధానమిచ్చాడు మల్లిక్. మిత్రులందరూ ఒకరికొకరు ఆలోచనలో పడ్డారు. ఈ లోగా మళ్ళీ మల్లిక్ " ఇంకా కొన్ని పథకాలున్నాయి వివరించనా అని " అందరి మొహాల వైపు చూశాడు. నెమ్మదిగా తలూపారు ఫ్రెండ్స్ అందరూ.

"సరే ! ఊర్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలకి కొదవేం లేదని మీకు తెలుసుగా! వాటన్నింటినీ ఒకే చోట సాగు చేసి ఒక నర్సరీ పెడితే ఎలా ఉంటుంది? చుట్టుపక్కల ఊర్లకు, నగరాలకు పంపిణీ చేయడం వల్ల మనకు ఉపాధి దొరుకుతుంది. ఊరి వారికి కూడా పని కల్పించిన వారమవుతాము". అని ముగించాడు మల్లిక్.

"ఇన్ని చెప్పావు బాగానే ఉంది. ఇవన్నీ వాస్తవాలుగా మలుచుకోవాలంటే ఎంత ఖర్చవుతుందో తెలుసా నీకు"? ప్రశ్నించాడు రాజారాం.

"ఆలోచించాను. వీటికి టోటల్‌గా ఏడు, ఎనిమిది లక్షల వరకు అవుతుంది. పెట్టుబడి కోసం గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి. లోను తీసుకుని నెలనెల కొంత కడుతూ మనం స్థిరపడవచ్చు. కొత్తలో కాస్త కష్టంగానే అనిపిస్తుంది. ఆత్మవిశ్వాసం మెండుగా ఉండాలే గానీ సాధించలేనిది ఏదీ లేదు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు పెద్దలు. మనం కలిసికట్టుగా నడుం బిగించి ముందడుగు వేసి మన ఆశలకి ఊపిరిపోద్దాం ఏమంటారు అందరూ" అని మిత్రుల అభిప్రాయాన్ని అడిగాడు మల్లిక్. ఇద్దరు ముగ్గురు ముందుకు వచ్చారు. వారిలో ముందు రాజారాం ఉన్నాడు. అది చూసి మల్లిక్ మనసు

"ఇంతింతై వటుడింతై" అన్న సామెతను నిజం చేద్దాం అంటూ రాజారాం చేతిలో చెయ్యేసి చెప్పాడు మల్లిక్. మిగతావారు ఆలోచించి చెప్తామని అన్నారు. అందరి మొహాల్లో కాంతులు కనిపించసాగాయి మల్లిక్ నిర్ణయం అందరికీ నచ్చాయి నచ్చింది!

✦

మామిడి బొప్పాయి మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు

పండిన బొప్పాయి ముక్కలు -1 కప్పు

మామిడి గుజ్జు- 1 కప్పు

సోయా పాలు - 1 కప్పు

తయారుచేసే విధానం

ముందుగా బొప్పాయి, మామిడి పండ్లను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి.

గింజలు లేకుండా ఈ ముక్కల్ని మిక్సీ జార్‌లో బ్లెండ్ చేసుకోవాలి. గుజ్జులా మారిన ఈ మిశ్రమంలో కొద్దిగా సోయా పాలను పోసి మరోసారి బ్లెండ్ చేయాలి. తర్వాత జ్యూస్‌ని ఒక కంటెయినర్‌లోకి తీసి గంట సేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. తర్వాత బైటికి తీసి చల్ల చల్లని మామిడి బొప్పాయ మిల్క్‌షేక్‌ని సర్వింగ్ గ్లాసుల్లో పోసి అతిథులకు అందించండి.



పుచ్చకాయ మిల్క్‌షేక్

కావాల్సిన పదార్థాలు

పాలు -1 కప్పు

పుచ్చకాయ ముక్కలు -1 కప్పు

క్రీమ్ - 2 టేబుల్ స్పూన్లు

పంచదార - 1 టేబుల్ స్పూన్

ఐస్ ముక్కలు -1 కప్పు

తయారుచేసే విధానం

ముందుగా పుచ్చకాయపై చెక్కు తీసి గింజలు లేకుండా చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఈ ముక్కల్ని మిక్సీ జార్‌లో వేసి ఒకసారి బ్లెండ్ చేయాలి. తర్వాత క్రీమ్, పాలు, పంచదార, ఐస్ ముక్కలు వేసి మరోసారి బ్లెండ్ చేయాలి. రుచికరమైన పుచ్చకాయ మిల్క్‌షేక్‌ని సర్వింగ్ గ్లాసుల్లో పోసి ఇంటికొచ్చిన అతిథులకు అందించండి.

బనానా మిల్క్ షేక్



కావాల్సిన పదార్థాలు

అరటి పండ్లు-2

పాలు- 2 కప్పులు

వెనిల్లా ఐస్‌క్రీమ్-3 కప్పులు

వెనిల్లా ఎక్స్‌ట్రాక్ట్-1/2 టేబుల్ స్పూన్

తయారుచేసే విధానం

ముందుగా అరటి పండును చిన్న ముక్కలుగా కట్‌చేసి మిక్సీలో బ్లెండ్ చేసుకోవాలి. తర్వాత అందులో కొద్దిగా పాలు పోసి మరోసారి బ్లెండ్ చేయాలి. ఇప్పుడు అందులో వెనిల్లా ఐస్‌క్రీమ్, పాలు, వెనిల్లా ఎక్స్‌ట్రాక్స్ వేసి మరింతగా బ్లెండ్ చేసుకోవాలి. పల్చగా మారిన ఈ మిశ్రమాన్ని ఒక కంటెయినర్‌లో పోసి ఫ్రిజ్‌లో అరగంట సేపు ఉంచాలి. తర్వాత కొంచెం బాదం, కిస్‌మిస్‌లతో డెకరేట్ చేసి పిల్లలకు అందించండి.

ముంజలతో మిల్క్ షేక్



కావాల్సిన పదార్థాలు

ముంజలు-3

పాలు - 1 కప్పు

పంచదార - 3 టీ స్పూన్లు

కుంకుమ పువ్వు రేకులు -4

తయారుచేసే విధానం

ముంజలు రెండుగా విడిపోకుండా జాగ్రత్తగా పై పెచ్చును తొలగించాలి. పెచ్చు తీసిన ముంజలను మిక్సీ జార్‌లో వేసి బ్లెండ్ చేసుకోవాలి. తర్వాత జార్‌లో పాలు, పంచదార, కుంకుమ పువ్వు కూడా వేసి పల్చని జ్యూస్‌లా తయారయ్యేలా మరోసారి బ్లెండ్ చేయాలి. ఇక సర్వింగ్ గ్లాసుల్లోకి జ్యూస్‌ని తీసుకుని ఐస్ ముక్కలు వేసి చల్లని జ్యూస్‌ని పిల్లలకిస్తే ఇష్టంగా తాగేస్తారు. వేసవిలో ఈ జ్యూస్‌ని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరానికి చలవ చేస్తుంది.

అతికిద్దాం

చింటూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. పిల్లి బొమ్మను కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. ఇక్కడిచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.



రంగులు అద్దండి



కనిపెట్టండి

ఇక్కడ ఒక తాబేలు బొమ్మ వుంది. దాని చుట్టూ ఉన్న నీడల్లో తాబేలు అసలైన నీడ ఏదో కనిపెట్టండి.



నేర్చుకుందాం

ఆర్టిస్ట్ అంకుల్ ఎలుక బొమ్మ ఎలా వేయాలో క్రమ పద్ధతిలో ఇక్కడ గీశారు. మీరూ జాగ్రత్తగా నేర్చుకోండే!



గుర్తించండి

ఇక్కడున్న ఆక్షరాల్లో కింద ఇచ్చిన పదాలు ఎక్కడున్నాయో గుర్తించి పెన్నుతో మార్క్ చేయండి.

PONCHO

ASADO

GUITARRA

P	O	N	C	H	O	G	L
E	H	P	O	Y	L	A	O
A	S	A	D	O	Ñ	U	C
R	E	M	H	K	E	C	R
M	A	T	E	J	V	H	O
R	E	M	H	K	E	O	R
E	M	P	A	N	A	D	A
G	U	I	T	A	R	R	A

EMPANADA

MATE

GAUCHO

LOCRO

భిన్నమైనదేది

ఇక్కడున్న బొమ్మల్లో ఒకటి తేడాగా ఉంది. అదెక్కడుందో కనిపెట్టి సున్నా చుట్టేయండి.

లిటిల్‌స్టార్

హాయ్ ఫ్రెండ్స్! నేనో బాలీవుడ్ స్టార్‌ని. ప్రపంచ సుందరి టైటిల్ కూడా గెలుచు కున్నాను. ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో చెప్పండి.

చుక్కలు కలపండి

ఆకులతో బొమ్మ

చింటూ కొన్ని ఆకులను తీసుకొని వాటితో నత్త బొమ్మను తయారు చేశాడు. మరి మీరు కూడా ప్రయత్నిస్తారు కదూ



కేటర్‌పిల్లర్ బొమ్మ

పిల్లలూ... మీరు క్యాటర్ పిల్లర్ పేరువినే ఉంటారు. అదే గొంగళి పురుగు కానీ పచ్చ పురుగును కానీ కేటర్ పిల్లర్ అంటారు తెలుసు కదా. అప్పుడప్పుడూ ఇంటిగోడలపై పాకుతుండే వీటిని చూసి చాలామంది భయపడి పరిగెడుతుంటారు. అయితే వాటిని చూసి భయపడకుండా వాటిని పోలే అందమైన బొమ్మల్ని మీ ఆటవస్తువుల్లో చేర్చితే మీ చిట్టి చెల్లెళ్లూ, తమ్ముళ్లూ వాటితో చక్కగా ఆడుకుంటారు. క్యాటర్ పిల్లర్ బొమ్మని ఎలా తయారుచేయాలో నేర్చుకుందామా మరి!



కావాల్సిన వస్తువులు

కన్‌స్ట్రక్షన్ పేపర్ –ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, బ్రౌన్ రంగులు, కత్తెర, గమ్, స్టాప్లర్, పెన్సిల్/ స్కెచ్ పెన్

తయారుచేసే విధానం

ఆకుపచ్చరంగు కన్‌స్ట్రక్షన్ పేపర్ తీసుకుని సన్నని నిలువు ముక్కలుగా కత్తిరించాలి. నిలువుగా కత్తిరించిన ఒక్కో భాగాన్ని తీసుకుని గుండ్రంగా చుట్టి స్టాప్లర్‌తో పిన్‌చేయాలి. ఇలా ఆరు వృత్తాలను చుట్టి పిన్ చేసి ఒకదానికొకటి అంటించాలి. తర్వాత ఎరుపురంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌పై కోడిగుడ్డు ఆకారంలో స్కెచ్‌తో గీసి జాగ్రత్తగా కత్తిరించాలి. ఇప్పుడు పసుపు రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌పై కళ్ల భాగాన్ని గీసి కత్తిరించాలి. ఆకుపచ్చ రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్‌పై రెండు చిన్న వృత్తాలను గీసి కత్తిరించాలి. ఇప్పుడు ముందుగా కత్తిరించిన ఎరుపు రంగు పేపర్‌ని క్యాటర్ పిల్లర్ ముఖ భాగంలో కొంచెం పైకి ఉండేలా అతికించాలి. గుండ్రంగా ఉన్న శరీర భాగం రోల్ అవ్వాలంటే ముఖ భాగం అడ్డురాకూడదు. ఇప్పుడు కత్తిరించి ఉంచిన పసుపు రంగు పేపర్‌ని కళ్ల భాగంలో అతికించాలి. దానిపైన ఆకుపచ్చ రంగు భాగాన్ని అతికించాలి. మరో కన్‌స్ట్రక్షన్ పేపర్ తీసుకుని తలపై ఉండే కొమ్ముల ఆకారంలో పేపర్‌పై రెండు చిన్న కొమ్ములను గీసి జాగ్రత్తగా కత్తిరించాలి. వాటిని క్యాటర్‌పిల్లర్ తల పై భాగంలో అంటించి మీ చిట్టి చెల్లెళ్లకు, తమ్ముళ్లకు అందించండి.

పదవికాసం - 13

కూర్పు: టి.డి. ప్రసాద్

1	2		■	3		■	4		5
6		■	7		■	8		■	
	■	9		■	10		■	11	
■	12		■	13	■	14	15		■
16		■	17	■	18			■	19
	■	20		21	■	22		23	
24	25		■	26	27		■		■
■		■	28			■	29	■	30
31		32		■	33			34	
35			■	36		■	37		

ఆధారాలు

అడ్డం

1. శపథం (3)
3. ఎండాకాలంలో తగిలే దెబ్బ (2)
4. దోమ (2)
6. ఆంధ్రప్రదేశ్ రెండు -- లయ్యింది (2)
7. సెగ, ఉష్ణం (2)
8. తక్కువ ధరకు వచ్చే కారు పేరు (2)
9. 36కు వర్గమూలం (2)
10. పెద్ద సోదరుడు (2)
11. మధ్యలో వ్వ చేర్చితే శబ్దం, అలజడి (2)
12. కార్మిక దినోత్సవం (2)
13. నా కలిపితే అధిక జనాభా గల దేశం (1)
14. పువ్వు (3)
16. దు:ఖం (2)
18. మీ ప్రేమప్రయాణం ప్రారంభంలోనే ఉంది (3)
20. నేత్రం (3)
22. మణిపూర్ నాట్యం (4)
24. ఎక్కువ (3)
26. కృపతో, కనికరంతో (3)
28. చూడండి (3)
31. మాంసంతోకాని ఆహారం (4)
33. గంటలు, నిమిషాలు తెలిపేది (5)
35. దారి తప్పిన అలలు (3)
36. రవిగాంచని చోటు -- గాంచును (2)
37. వ్యర్థం (3)

నిలువు

1. ముఖ్యం, ప్రధానం (3)
2. దానికోలెక్కుంది.. దేనికి? పవన్‌కల్యాణ్ డైలాగులోనిది (2)
3. వేగం (2)
4. ప్రముఖ తెలుగు సినీ గాయకుడు (2)
5. గొంగడి (3)
7. చెట్టు మూలము (2)
8. ఎన్‌టిఆర్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన తండ్రి సెంటిమెంట్ చిత్రం (6)
9. ఆడేది పాడేది మొదట్లోనే (2)
11. సమానం (2)
12. ప్రతిభ, ప్రజ్ఞ (2)
15. మంచి రత్నం (3)
16. అద్దె, కిరాయి (2)
17. పండును పండక ముందు ఇలా అంటారు (2)
19. ఓపట్టణం, ఇదో అల్పాహారం, అతడు సినిమాలో త్రిష పేరు (2)
20. లాభానికి వ్యతిరేకం (2)
21. ఉద్యానవనం (3)
23. వ్యాఘ్రం (2)
25. గజిబిజి అమెరికా (4)
27. గడియలో అరవయ్యో భాగం పైకెళ్ళింది (4)
28. చేయి (2)
29. దాయాదులు చివరి వరకు లేరు (2)
30. రాజధానికి రాజముద్ర 1,8,6 (3)
31. కళాశాల నుంచి కళా వెళ్లిపోయింది (2)
32. ఆంగ్లంలో మందిరం (2)
34. బెత్తె, జాన, మూర -- పైకి (2)

సుడోకు

6	8	5	9	1	7	4	2	3
3	7	9	2	4	8	6	1	5
1	2	4	5	6	3	7	8	9
8	9	7	6	2	4	5	3	1
2	5	3	8	7	1	9	6	4
4	6	1	3	5	9	8	7	2
5	1	2	4	8	6	3	9	7
7	3	6	1	9	5	2	4	8
9	4	8	7	3	2	1	5	6

గతవారం జవాబులు

8		6			4			
1		4	8	3				7
2	3			5		4		9
				4	1			
3		1				2		8
			2	7				
4		9		1			3	2
5				8	7	6		1
			4			7		5

1 పు	2 స్త	3 కం	■	4 ఎ	5 లా	■	6 అ	గ్ని	■
7 రం	బ్ధ	రం	8 ఏ	■	ట	■	శ్వం	■	9 క
■	త	■	10 అ	11 మె	రి	12 కా	■	13 ఆ	రం
14 ప	■	15 మే	న	త్త	■	16 క	17 లి	యు	గం
18 స	19 మా	నా	ర్థం	■	20 మ	■	21 నా	ర్వే	■
■	22 యు	లో	■	23 ఎం	■	24 నీ	■	25 దం	26 తం
27 అ	బ	■	28 ఊ	బి	■	29 రు	30 వా	■	డ్రి
■	31 జా	32 మా	త	■	33 ల్లై	■	34 నా	35 లా	■
36 బా	రు	గా	■	37 ర	■	38 జా	■	39 హి	40 న
ల	■	41 ఢి	ర	ధ	■	42 మ	లే	రి	యా

ఎంబ్రాయిడరీ రుచి

క్రీమ్ బిస్కెట్‌కు ఎంబ్రాయిడరీ చేస్తోంది పేస్ట్రీ ఆర్టిస్ట్ జుడిత్ స్జింక్నే పూర్. అందమైన రంగుల పూల అల్లికలతో బిస్కెట్లపై క్రీమ్ వేస్తోంది. ఈ కళలో ఆమె లియోనార్డో డావిన్సీనే. హంగేరీలోని ఆజ్కాప్రాంతంలోని మెజెస్మాన్నా కేక్ అలంకరణ అంగడిలోకి అడుగు పెట్టగానే అక్కడ అంతా ఏదో ఆర్ట్ ఎగ్జిబిషన్ గ్యాలరీలా కనిపిస్తుంది. నిజానికి అవన్నీ కేక్‌లు, క్రీమ్ బిస్కెట్లు పలు రకాల కుకీలే. అవన్నీ షోకేసుల్లో పెట్టుకునేంతగా, ఫ్రేమ్ కట్టి గోడకు తగిలించుకోవాలన్నంత అందంగా ఉంటాయి. కుకీలకు ఇంపు సొంపులనద్దడంలో చేయి తిరిగిన జుడిత్ టచ్‌అప్‌ల వల్లే అంత అద్భుతంగా కనిపిస్తాయవి. సంక్లిష్టమైన హంగేరియన్ ప్యాటర్న్‌ల నుండి, నేటికాలపు డిజైన్లన్నీ ఆమె చేతంట మెత్తగా జారిపోతాయి. ఇంత చేసి ఆమె ఇలా కేక్‌ల అలంకరణ కళను అందుకుంది రెండేళ్ల క్రితం నుంచే. అంతకు ముందు పోర్సిలిన్ పెయింటర్‌గా పనిచేసింది. ఆ విద్యనే కుకీల అలంకరణకూ అద్దుతోంది.



అమెరికాలోని యెల్లో స్టోన్ నేషనల్ పార్క్ ఓ అగ్నిపర్వత అద్భుత లోకం. గంధకంతో కలిసిన వేడి నీటి ఊటలు, స్ప్రింగ్స్ ముదురు నారింజ, పసుపు, నీలి రంగుల వలయాలుగా కనిపిస్తాయి. వాటిలో ఈ గ్రాండ్ ప్రిస్మాటిక్ స్ప్రింగ్ అతి పెద్దది. దీనికి స్ఫటికం (ప్రిజమ్) మీద పేరొందుకు వచ్చిందంటే అచ్చు ప్రిజమ్‌లానే తెల్లని కాంతిని సప్త వర్ణాల్లోకి మారుస్తాయి ఈ జలాలు. ఖనిజ లవణాలు ఎక్కువగా ఉండే ఈ జలాల్లో ఆర్కియూ అనే సూక్ష్మజీవులు జీవిస్తాయి. వాటిలోని క్లోరోఫిల్, కెరొటినాయిడ్స్ ఇచ్చే పిగ్మంటేషన్ వల్లే ఈ రంగులు. కానీ స్ప్రింగ్ మధ్యలో మాత్రం జీవమనుగడ అసాధ్యం అందుకే అవి స్వచ్ఛంగా ఉంటాయి.

AL FALAH ISLAMIC SCHOOL
MADANAPALLE

Buggakaluva
MADANAPALLE - 517 325
Chittoor Dist., A.P

✆ : +91 95150FALAH
9502372777, 9986034933
email : contact@alfalah.org

AL FALAH ISLAMIC SCHOOL
O my Lord ! advance me in knowledge
GUIDE US TO THE STRAIGHT PATH

Arabic	Tajweed	Qirat	Hifz	Hadees	Seerah	Dawah
English	Maths	Science	Social	I & C T	Hindi/Urdu	Telugu

BUILDING THE NATION
by nurturing the moral values in the children

Assalamu alaikum dear parents, In Shaa Allah Al Falah Islamic School strives to provide excellent quality education, facilitates for their overall development, they are taught moral values and various skills to face the dynamic challenges of the life with confidence and self-discipline.

Quality Education

Dedicated and qualified teachers

Approximately 20 students per class to facilitate better student - teacher relationship.

Extra-curricular activities like sports, Karate, public speaking, listening skills workshop.

Daily congregational prayers offered.

School uniform according to Islamic guidelines.

Admissions in progress

Pre-school to 6th grade

✆ 9986034933
9502372777

"In shaa Allah, your child will develop outstanding skills, intelligence and personality while acquiring excellent quality education for success in this life and the hereafter"

ANNUAL DAY 2016 INVITATION

Cordially invites your family & friends to the Annual Day
Tuesday, 3rd May, 2016

Time
04-00 p.m. to 06-20 p.m.
06-45 p.m. to 09-00 p.m.

Venue
MALIK FUNCTION HALL
Chembakur Road, Madanapalle.

We are hiring qualified and experienced teachers for all subejcts.
Please contact : 9986034933, hr@alfalah.org

Check List

Book Number	KNSR02B119	Date	03/09/22
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mouni	Cutting By	Mouni
Scanned By	Shameera	Pages	29